# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)


గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : శ్రీ జానపాటి నారాయణ మూర్తి


## విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ఫస్ట్ ఆరిజన్ డిప్-డీప్ | 3-12 |
| 3. మహానందిలో మహాయోగం | 13-25 |
| 4. నీతి నిధి | 26-30 |
| 5. మిత్ర వాక్యములు | 31-32 |
| 6. యం.టి.ఎ.గారి దివ్యసూచనలు | 33-39 |
| 7. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 40-44 |
| 8. ఈక్వీనాక్స్ కాన్ఫరెన్స్ | 45 |
| 9. మా గురుదేవులు-మాస్టర్ జె.కె.యం. | 46-50 |
| 10. అద్భుతములు జరుగుట | 51-54 |
| 11.గ్రంధపరిచయము | 55-59 |
| 12. ప్రత్యేక సాధన దినములు | 60 |


## భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక


12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ల యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671




## సభ్యులకు విజ్ఞప్తి

2015వ సం॥నకు సభ్యత్వ చందా - రూ.150/-

జీవిత సభ్యత్వ చందా - రూ.1500/-

చందాలను పంపగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

**లో జమచేసి మాకు వారి అడ్రను తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**

**జె.నారాయణమూర్తి**


అడ్రస్ :

**J. Narayana Murthy, Cell: 98495 22671,**

**12-118, Janapadu Road, Piduguralla - 522 413,**

**Guntur Dist., A.P.**


మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ చందాను పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2015 అని లేనట్లయితే మీరు రెన్యువల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ చందాను పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.


ప్రచురణ : పిడుగురాళ్ళ యోగా స్కూల్,

12-118, పిడుగురాళ్ళ-522413

గుంటూర్ జిల్లా

ఆంధ్రప్రదేశ్

ప్రింటర్ అండ్ పబ్లిషర్ : జానపాటి నారాయణమూర్తి, M.sc.

సెల్ నెం: 91 98 495 22671

12-118, పిడుగురాళ్ళ-522413

ప్రచురణ స్థలం : పిరమిడ్ ప్రింటర్స్ & బైండర్స్,15-229/2 - పిడుగురాళ్ళ

# FIRST ORIGIN

## under Master's view

**(from Master C.V.V. 's explanation)**

గతసంచిక తరువాయి . . . . . . .

## Dip-deep

డిప్ - డీప్ : మొదట ట్రూత్ ఒక్కటే ఉన్నది. అదే సత్యపదార్ధము. ఏపదార్ధమునయితే ఇంక విచ్ఛేదన చేయలేమో, (లేక) చూర్ణ ప్రక్రియ పదార్ధమునకు ఏస్థితియందు ఆగిపోతుందో ఆస్థితిని సత్యస్థితి అంటారు. అట్టి దానిని మన యోగములో ''ట్రూత్'' అంటారు. ఒక సంకల్పము ఆ ట్రూత్ లో మొదలు అయిన అది "నిల్" నుండి "నన్" గా మారుతుంది.




అనగా ఒక సంకల్పము "నిల్" లో అనగా ఏమీ లేని స్థితినుండి ''ఎవరూ లేరు'' (నన్) అనే స్థితికి ఉబ్బినది. ఈ విధముగా ఉబ్బిన స్థితికి లోపల బయటా ఉన్నది ట్రూత్ మాత్రమే. కానీ లోపల అనగా సంకల్ప ప్రభావము ఆఉబ్బిన ఆవరణలో ఉన్నది. ట్రూత్ అనేది సర్వత్రా ఉన్నది. అది తన సర్వజ్ఞత్వముతో తనలో ఏమీ లేదని ''వేకెంట్'' గా ఉన్నదని, తరువాత ఎవ్వరూ లేరని గుర్తించినది. ఏమీ లేదనుకొనిన దానికంటే ఎవ్వరూ లేరనే స్థాయి ఒక ఉబ్బు స్థితియే. దానినే "నన్" స్థాయి అన్నారు.

**Truth raised 'One point in none level. (Master's Notes-Vol-I page-12)**

ఎవ్వరూ లేని ఆవరణలో తనలాంటి స్పెసిఫిక్ ఆవరణలను ప్యూర్ చేయాలనే ఆలోచనతో ఆ ఆలోచనలను తన నన్ లెవెల్‌లో ఉంచడము జరిగినది. ఈ విధముగ ఆలోచనను తన నన్ ఆవరణలో ఉంచడమునే "డిప్" అంటారు. ఈ ఆలోచన ఒక బిందువు వద్ద నన్ లెవెల్‌లో "డిప్'' కాబడినది.



**Dip** - అనగా అవపాతము. తార అవతార మైనట్లుగా ఆ సంకల్పము అవపాతమైనది. "నన్'' స్థాయికి పల్లపు స్థాయిగా **Dip** ఉన్నది. **Dip** అనగా స్నానమాడుటకు నన్ లో మునిగినది. అనగా తనను తాను శుద్ధి చేసుకొనుటకు మునిగినది.

**Dip means - (upto date is working)**

**To more than derivations of devolution.**

**In problem Dip auto - biographic, authentic for working Onomatopoeia, further buktha leading.**

**(Master's notes vol.I-page 24.)**

**Dip** అనేటటువంటిది ఇప్పటివరకు వర్కింగ్ కండిషన్‌లో ఉన్నటువంటిది. తనను తాను మునకల ద్వారా శుభ్రపరచుకొనుట అనే క్రియా విధానములో ఉన్నటువంటిది. ప్రతి **derivation** (ఉద్భవము) ఆ "డిప్'' కు లేక డిప్ ద్వారా వచ్చిన సంకల్పమునకు ఒక మునక. ఆమునకను అది తన "లోపలి ట్రూత్''లో వేయుచున్నది. తనను తాను శుభ్రవరచుకొనుటకు అలాంటి **derivations** (ఉద్భవ వరంవర) చాల ఉండును. ప్రతి ఉద్భవములో తనకు సంక్రమించిన మలినములను తొలగించుకొనును. అది ప్రతి మనకలో సూర్యావరణలో లేక సూర్యకుటుంబములో కొంత భాగమును తన అంశలతో ఆక్రమించును. ఆక్రమించిన భాగములోని అంశలతో సంక్రమించును. సూర్యావరణలో అనేక అంశలు ఇతర అంశలతో **bonded** అయి ఉన్నవి. అవి అక్కడ ఒక అంశ ఇతర అంశలతో అనుసంధానమై ఒక కట్టడిలో ఉన్నట్లుగా ఉండును. ఒక అంశకు మూలము అయిన **air** నుండి అంశ తప్పించుకొని ఎనర్జీ ఫారమ్‌తో విశ్వములోనికి వచ్చి చేరినవి. ఆ విధముగా వచ్చి చేరిన విశ్వావరణలో ఒకదానికొకటి విడదీయరాని విధముగ కలిసిపోయినవి. (వీటిని మనముఅర్థము చేసుకొనవలయునన్న ఈ క్రింది ఉదాహరణలను

గమనించండి.

ఒక బ్లాటింగ్ పేపర్ (సిరాను పీల్చుకొని పూరే కాగితము) మీద అనేక రంగుల సిరాను (సిరా - ఇంకి - వ్రాయుటకు ఉపయోగించే ద్రవము)చల్లుట వలన ఆ రంగులు కలగాపులగముగా కలిసిపోవుట జరుగును.

అనేక గనులను (మూలధాతువులకు సంబంధించిన ఖనిజములు గల భూభాగములు) గమనించండి. ప్రతి గనిలో ఒక మూల ధాతువు అధికముగను, మిగిలిన ధాతువులు స్వల్పముగను ఉండును. అనగా ఇనుము గనిలో ఇనుము **90** శాతము ఉండి మిగిలిన అల్యూమినియమ్, కాల్షియమ్, మొదలగునవి తక్కువగా ఉండును. ఆ గనిలోని ఆ పదార్ధములో మిగిలిన ధాతువులు మరీ స్వల్పముగా ఉండును. అవి ఒక మిలియన్‌లో ఒక భాగముగా లేక ఇంకా తక్కువగ ఉండును. అసలు ఉండకుండగ ఉండవు. ఎంత తక్కువగా ఉన్ననూ ఉన్నట్లే. అవి ఆ విధముగా ఏమాత్రము ఉన్ననూ అధాతువు ప్యూర్ అవదు. దాని ప్యూరిటీని వ్రాయునప్పుడు **99.999......**పర్ సెంట్ ప్యూర్ అని మాత్రమే వ్రాయగలము. ప్యూర్ అని మాత్రము చెప్పలేము.

అదే విధముగా రెండు విభిన్న అంశలు కలసిన అది వెలుగు అగును. మాస్టరుగారి భాషలో ఎపిథీలియల్ - ఉలాన్ అనేదానిని లైట్ (కిరణము) అన్నారు. విశ్వావరణ మొత్తము వెలుగుల మయము. ఈ విశ్వము మొత్తము **air** ల నుండి వచ్చిన ఎనర్జీలతో నిండి ఉన్నది. అనేక ఎనర్జీ స్పేస్‌లు విశ్వావరణలోపలికి వచ్చి గుంపులుగా చేరినవి.

విశ్వావరణలోని సూర్యకుటుంబములో "డిప్" అయిన (మునక వేసిన) అంశ తనకు గల ఆకర్షణ(మాగ్నెటిక్ పవర్) తో ఆ ఆవరణలో గల ఇతర అంశలతో కట్టడితో ఉన్న తన అంశలను అనగా వెలుగులను గ్రహించును. ఆవిధముగా గ్రహించిన అంశలతో అది (డిప్ నుండి వచ్చిన అంశ) ఒక వెలుగుల ఆవరణగా ఉండును.



ప్రతి మునకలో డిప్ అయినప్పుడల్లా ఒక వెలుగుల ఆవరణ అగును. దానిని డ్విండ్లింగ్ స్టార్ అంటారు. అది తనను తాను శుభ్రపరచుకొను కార్యక్రమములో మునక వలన తనకు సంక్రమించిన తనతో బంధములను ఏర్పరచుకొనిన ఇతర అంశలను తన నుండి తొలగించుకొనుటకు ప్రయత్నించును. ఈ ప్రయత్న విధానమునే "వర్కింగ్" (**working**) అన్నారు. ఈ క్రియావిధానము అనేక జన్మల ద్వారా జరుగును. ప్రతి జన్మలో తనకుగల బంధములను తొలగించుకొనుట అనే ప్రక్రియను **devolution** అన్నారు.

**volution** అనగా తన పైకి చుట్టుకొని పోవుట.

విశ్వావరణలోనికి ఒక అంశ వచ్చి మునుగుట జరుగునప్పుడు దానికి గల సహజమైన "తనచుట్టూ తాను తిరుగు" తనముతో తిరుగుట వలన తనకుగల అయస్కాంత శక్తి వలన విశ్వములోని తన అంశలను తనదగ్గరకు లాగుకొనును. ప్రతి మునకలో అది "వల్యూట్" చేసుకొనినది. అనగా తన పైన తనదాకా వచ్చిన అంశలను తనపై చుట్టుకొనినది. ప్రతి జన్మలో తనపైచుట్టుకొనిన వాటిని కొన్నింటిని తనకు గల ఎలక్ట్రిక్ సామర్ధ్యముతో విడగొట్టి **devolution** చేసి జన్మకు పంపును. ఆ విధముగా వెలుగులు అనే ఇతర అంశ బంధములను విడగొట్టి తన అంశలను తనలోనికి లాగుకొనుచూ ఇతర అంశలను బయటకు త్రోయును. ఈ విధానమును **devolution** అంటారు. వెలుగులను విడగొట్టుటవలన దాని వెలుగు తనమునకు క్రమ క్షీణత కలుగును. తన వెలుగు తనము క్షీణించుట అనగా తను బంధ విముక్తతను పొందుట. తను బంధవిముక్తము పొందుచూ తన అంశలను వృద్ధిచేసుకొనును. అనగా అది శుభ్రపడుటయేగాక తన అంశ సాంద్రత పెరుగును. ఈ విధముగ తన మూల అంశ సామర్ధ్యము పెరుగును. ఈ విధముగా తన తరువాతి డిప్ లో అధిక సామర్ధ్యముతో విశ్వావరణలోని తన అంశలను అధిక మొత్తములో

కూడగట్టుట జరుగును.

**In problem Dip auto - biographic,**

ప్రతి"డిప్"లో తనను తాను శుభ్రపరచుకొనుట అనేది తనకు గల **problem.** ఆలోచనీయమైన విషయము. జన్మ తీసుకొను సమయమున **Dip auto -** డిప్ యొక్క సెల్ఫ్ - డిప్ యొక్క స్వయం స్థితి - **biographic -** జీవసంబంధ రూపురేఖలను సంక్రమింపజేసుకొనును. విశ్వావరణలో తనతో వ్యాపించినప్పుడు, తన అంశలకొరకు తాను ఆకర్షించినప్పుడు తనలో ఇతర అంశలు కలిసిపోవుట అనేది తనకు వచ్చిన **problem.** ఆ ప్రాబ్లెమ్ ను అధిగమించుటకు అది బయోగ్రాఫిక్ అయినది. అనగా జీవముతో కూడిన రేఖాత్మక చిత్రము అయినది. ప్రతి డిప్‌లో ఇదే పరిస్థితి. ప్రతి డిప్ అనేక జన్మలను తీసుకొనుచున్నది. తనను తాను శుభ్రపరచుకొనుచున్నది. (అసలు ఆత్మ పరిశుద్ధమైనది కదా మొదట దానికి జన్మ ఎందుకు వచ్చినది? అనేప్రశ్నకు సమాధానము ఇప్పుడు అర్థమైనదికదా!)

**In problem Dip auto - biographic, authentic for working Onomatopoeia**

**authentic for working Onomatopoeia :** డిప్ ఆటో అనేటటువంటిది బయోగ్రాఫక్ అయినట్లుగనే, అది డిప్ యొక్క సెల్ఫ్ **authentic** అయినది. అనగా వాస్తవిక అధికార ప్రమాణము అయినది. అనగా అది చేయు మునక వలన వచ్చు అన్ని జన్మలపైన డిప్ యొక్క సెల్ఫ్ లేక మొదటి భావము అధికారమును కలిగి ఉన్నది. అదియే అధికారమును చూపుచున్నది. అన్ని జన్మలలో జరుగవలసిన క్రియావిధానముల కొరకు పనిచేయుచున్నది. (ఇక్కడ మనము గమనించవలసినది జన్మల కారణము విశ్వాధిపతి కాదు. జన్మ పరంపరలో పనిచేయునదికూడా విశ్వాధిపతి కాదు. విశ్వావరణ అనే తొడుగుతో పనిచేయుచున్నది.)



**Onomatopocia =**ధ్వన్యనుకరణ

= అర్థములు పోలునట్టి యుచ్చారణ గల శబ్దములు

ధ్వన్యనుకరణ ద్వారా అర్థములు పోలునట్టి యుచ్చారణగల శబ్దములను ఉపయోగించుచూ, డిప్ కుగల అధికార తత్వము ప్రతిజన్మయందు ధ్వన్యనుకరణ అనే విధానము ద్వారా తనకుగల జ్ఞానమును విశ్వమునుండి గ్రహించుచూ తన క్రియావిధానమును నడిపించుకొనుచున్నది.

**further buktha leading -**

భుక్త = భుజింపబడినది; అనుభవింపబడినది; తనదిగా చేసుకొనినది.

ఒక జన్మలో డిప్ వలన అనేక అనుభవములను పొంది తనదిగా చేసుకున్న తన అంశల ఉన్నతితో తరువాత జన్మలోని క్రియా విధానమును అధిక శక్తితో నడుపును. ఈవిధముగా ఒక ఇండివిడ్యువల్ యొక్క "డిప్" పొందు అనుభవ అభివృద్ధి ( తన తనమును విశ్వమునుండి గ్రహించుట), ప్రతి జన్మలో తన తనమునె గ్రహించు తన తనము వృద్ధిచెందుట జరుగును. ఈ వృద్ధిచెందిన తన తనమునే మాస్టరుగారు "ఇండిపెండెంట్" అన్నారు.

"డిప్" అనేది పరబ్రహ్మయొక్క "నన్" లెవెల్ నుండి మొదలై ఆ స్థాయికంటే తక్కువ స్థాయికి "అవపాతము" అయినది అని చెప్పుకున్నాము. ఈ అవపాతమైన చోటునుండి మరల డిప్ అగుట జరుగును. ఈవిధముగ అనేకసార్లు అవపాతములు జరిగి "డీప్" అనే స్థాయిని చేరును. అనగా డీప్ అనేస్థాయి కడగట్టుగా ఉన్న స్థాయి. ఈకడగట్టుగా ఉన్న స్థాయి ప్రతి జన్మలో ఒక **biographic** అయి అనగా రూపురేఖలుగల ఒక జీవ ఆవరణ అయి ప్రతి జన్మలో ధ్వన్యనుకరణతో తనను తాను మెరుగుపరచుకొనుచు తన చలన సామర్థ్యమును (లేక) తనజ్ఞానమును వృద్ధి చేసుకొనును.( అప్పుడే

పుట్టిన పసిపిలవాని క్రమాభివృద్ధి ఇక్కడ చెప్పబడినవి.




ఈ విధమైన డెవలప్‌మెంట్ ను ప్రక్క పటము ద్వారా చూపవచ్చును. ఒక జ్ఞానాంశ మొదటగా విశ్వములోనికి వచ్చి అనేక అంశలను పొందినది. వాటిని డాట్‌లలో చూపడమైనది. ప్రస్తుతము జరుగుచున్న జన్మను లైన్‌గా చూపుట జరిగినది. ప్రస్తుత జన్మ తాలూకు అంశను "డీప్" అంటారు.

**Deep** గురించి మాస్టరుగారు తన నోట్స్‌లో ఏమిచెప్పారో చూద్దాము.

**Deep-divide, divisions (De recur ends) De perspiration)**

**De call - dip authentic derivation (of hopes)**

**De call authentic auto minimum ulerate pervade perspiration.**

**Not reveal any working to conscience and after we work begins the feeling will be given.**

**page no.24-Master's Notes vol.1**

**Deep = De-ep**

**De = down form =** క్రింద ఉన్న రూపము.

**ep = upon in addition =** దాని మీద దానికి ఉన్న

డిప్ అనేది నన్ లెవెల్ లోని సెల్ఫ్ (ఆటో) అనితెలుసుకున్నాము.

స్థూల శరీరము ఏర్పడినప్పుడు దాని అంశ అనగా "డీప్" ఒక క్రియా రూపము అగునప్పుడు "డిప్"కు "డీప్" కు మధ్య చాల లెవెల్స్ ఏర్పడతవి. "డీప్" వల్లనే డివిషన్స్ ఏర్పడతవి. ఆ ఏర్పడినటువంటివి ప్రత్యేక పరస్పర భేదములు గల వాటిగా, స్థాయీ భేదములుగల అంశలుగా విభజింపబడును.

**(Deep-divide, divisions)**అంటాము.



ఈ **De - down form** క్రింది రూపము, చివరగా ఉన్న ది

**recur ends** మరల మరల సంభవించు, పునరావృత్తమగు చివరలు, చివరగల బోర్డర్స్ కలిగి ఉంటుంది. అనగా "డీప్" కు అనేక జన్మలను పొందే స్థితి ఉంటుది. అనగా "డీప్" అనగా విశ్వములో అనేక జన్మలను పొందే అంశ అని అర్థమగుచున్నది. దానినే మనము **"me"** అంటాము. ఈ **"me"** కే పునరావృత్తమగు స్థితి ఉండును.

**De perspiration -** అంత్యముగానున్న ఫారమ్ యొక్క అంశ చెమర్చడం చేయును. తనలోని వ్యర్థములను బయటకు నెట్కివేయు లక్షణము కలిగి ఉంటుంది. అనగా స్థూలమునుండి స్థూల మూలము అయిన "డిప్" అనే స్వభావఅంశ తనలోని వ్యర్థములను బయటకు నెట్టివేయును. ఇక్కడ అంశ అనగా సాధారణ భాషలో మనము చెప్పుకొనే "ఆత్మ" తనలోని వ్యర్థములను బయటకు నెట్టివేయును. ఆత్మ పవిత్రమైనది అని చెప్పే సిద్ధాంతమును మనయోగము వ్యతిరేకించుచున్నది. ఇది మనము గమనించాలి. ఆత్మను (అంశను) పరిశుద్ధముచేయు కార్యక్రమవే మనయోగము చేయువని. ఈవిషయము అంతర్ శౌచమునకు సంబంధించినది. శరీరక, మానసిక శైచములు బాహ్య శౌచములు. మనము స్థూల ప్రయత్నములచే చేయగలిగినవి బాహ్యశౌచములు. మనము చేయలేనిది ఆత్మ శైచము. అందువలననే ఆత్మను అర్పణము చేయుట చేయుచున్నాము. దానిని పరిశుద్ధము చేయువనిని మనలో స్థితమైఉన్న మనమాస్టరుగారు చేయును. మన "డిప్" చేయును, అని మాస్టరుగారు చెప్పుచున్నారు. అనగా మనలోని అంశలోగల మలినములను మన హయ్యర్ మాత్రమే చేయగలదు. అట్లు చేయుటకు మన ఫిజికల్‌మాస్టరుగారి హయ్యర్ మన హయ్యర్‌కు సూచనలను ఇచ్చును. అది ఆ వర్కు జరుగునట్లు చేయును.

**De call - dip authentic derivation (of hopes)**

**De call -** అనగా **Transfer picture or design**

డిప్ నుండి ఒక యోచన **(design )** ఆకృతిగా, చిత్రముగా ఒక రూపముగా "డిప్" కు గల వాస్తవిక అధికార ప్రమాణము **(dip authentic)** ఉత్పత్తిచేయుచున్నది. తనను తాను పరిశుద్ధము చేనుకొనవలయుననే నమ్మకతో తనలో పునరావృత్తమగు అంత్యభాగములను ఏర్పరచుకొనుచున్నది. **"me"**స్థాయిలను ఏర్పరచుకొనినది. "డిప్"అనేది తను శుభ్రపడునంతవరకు ఉండునది. తనను తాను శుభ్రపరచుకొను నంతవరకు "డీప్" అనే పునరావృత్తమగు అంత్య భాగములు ఉంటునే ఉంటవి. అనగా **"me"** లు ఉంటునే ఉంటవి. దానికి జీవతత్వరూపమును "డిప్" ఇస్తునే ఉంటుంది. "డీప్" అనేది తన అనుభవముతో తనదిగాచేసుకున్న అభివృద్ధిని ఆధారము చేసుకొని తనను తాను శుభ్రపరచుకొనును. "డీప్" ఉంటేనే దాని అంతరముగా డివిషన్స్ ఉంటవి. ఒక ప్రజ్ఞ పునావృత్తమగుటకు దాని మూలము అయిన "డిప్" కారణము. దానిలోని మలినములు కారణము. ఈ "డిప్" పరబ్రహ్మ ఆవరణలో "నన్" లెవెల్ లో ఉంటుంది. విశ్వాధిపతి అధీనములో "డిప్" ఉండదు. "డీప్" కు ఏర్పడిన "బయోగ్రాఫిక్"-జీవ ఆవరణ మాత్రము విశ్వపాలకులచే పాలింపబడుచున్నది. జీవ తత్వమునకు అతీతమైన "డీప్-ఆత్మ", "డిప్"ఆధీనములోనే ఉండును. "డీప్"లకు జీవతత్వమును ఏర్పరచునది "డిప్" మాత్రమే. అనగా జీవావరణలో ఏర్పడే స్థూలమునుండి మహాపరనిర్వాణవరకు గల అన్ని లెవెల్స్ విశ్వములో విడిగా వ్రేలాడుచున్నవి. ఇవి విశ్వావరణలోని తన అంశలను ఆకర్షించు క్రియావిధానమునే చేయును. ఈ ప్రక్రియకు సహకరించు కార్యక్రమమే విశ్వాధిపతులు చేయవలసిన పని.

**De call authentic auto minimum ulerate pervade perspiration.**

"డిప్" నుండి ఒక ఆకృతిగా, రూపముగా వచ్చినటువంటిది, వాస్తవిక అధికార ప్రమాణము **(authentic)**యొక్క కనిష్టాంశ, క్రమముగా ఎదుగుచున్న "డీప్" అనే అంశ **pervade**వ్యాపించును, **ulerate -** తనలోని 'ముడి'( **raw)** ముతక తనములను మలినములను కొద్దికొద్దిగా చెమర్చుచూ తగ్గించుకొనును.

**ulerate** అంటే ఏమిటో చూద్దాము.

**ule =** ఒకదానియొక్క **crude** ఫారమ్

**rate = ret = to soak, to soften**

= చిల్లరగా కొదికొద్దిగా అమ్ముకొనువాడు

ప్రతి సారి చిన్న చిన్న ఆకృతులుగా కొద్దికొద్దిగా తనలోని మలినములను "డిప్", "డీప్ ద్వారా బయోగ్రాఫిక్ ఆకృతులుగా విడుదలచేయును. ఈ కార్యక్రమములో "డీప్" మొదట వ్యాపించి అక్కడి తన అంశలను ఆకర్షించి తనలో ఇముడ్చుకొని ఆతరువాత కుంచించుకొని ఒక జీవరూపముగా ఏర్పడును.

**Not reveal any working to conscience and after we work begins the feeling will be given.**

అంశల అంతర్ స్థితులకు, అంతర్ జ్ఞానమునకు, ఈ విషయములు తెలియబడవు. తనలోని మలినములను "we" స్థాయితొలగించు కార్యక్రమము చేయునప్పుడు మాత్రము దానివిషయమయిన అనుభూతులను, భావములను అంతర్ జ్ఞానమునకు ఇవ్వబడును.

**Dip means - (upto date is working). Dip** అనేటటువంటిది ఇప్పటివరకు వర్కింగ్ కండిషన్‌లో ఉన్నటువంటిది. అనగా జీవులు అనాది అని అనుచున్నారు. అదే విధముగగ జీవుల మూలములయిన "డిప్"లు ఎప్పటినుండో ఉన్నవి.అవి ఇప్పటికీ వర్కింగ్ కండిషన్ లోనే ఉన్నవి, అని పైమాటలద్వారా మాస్టరుగారు చెప్పుచున్నారు.

మిగతా . . . . . మారాబోవు సంచికలో

# మహానందిలో మహాయోగం

**2015-మార్చ్ 5,6,7,8 రోజులలో**

ఫిబ్రవరి 20న వి.యల్.న్.మూర్తిగారు నా అనుమతితో మహానందిలో 3రోజులు మహాయోగం చేనుకొనేందుకు ఒక ప్రొపోజల్‌ను ఆశ్రమములో ప్రకటించటము జరిగింది. మహానంది రావాలి అనుకునేవారు పేర్లు ఇవ్వమని చెప్పటం జరిగింది. మూర్తిగారు ప్రకటించిన వేటనే కొందరు మిత్రులు మీరు ఈ విధంగా ప్రోగ్రాములు వేస్తే ఆరోజులలో ఆశ్రమానికి రోజూ వచ్చే 40-50 మంది సాధకులకుగాను 10-12 మందే రావటం జరుగుతుంది. అందువల్ల ఇక్కడ కోర్సులు జరుగవు. చాలమంది బయటి ప్రోగ్రాములకు రారు. అందువల్ల మీరు అలాంటి ప్రోగ్రాములు వెయ్యవద్దు అని వ్యతిరేకించారు. ఈ సంభాషణలనన్నీ నేను చూస్తూ ఉన్నాను.

మరుసటి రోజు ఆ విధంగా గురువుగారు పెట్టిన ప్రోగ్రామ్‌ను ఖండించడము తప్పేనేమో! గురువుగారు ఇక్కడే కోర్సులు చేయించాలి ఇంకెక్కడికీ వెళ్ళకూడదు, వారు మనకే సొంతం అని అనటం కరెక్ట్ కాదు అని అనిపిస్తున్నదని వారిలో ఒకరు అనటం జరిగింది.

ఏది ఏమైనప్పటికీ కొంత మార్పు కొరకు, పొరుగూరి సాధకుల ఉత్సాహము మేరకు మహానంది ప్రోగ్రామ్ కన్ఫర్మ్ చేశాము.

తొటి సాధకురాలు కె. నాగలక్ష్మి గారి బాబాయిగారు శ్రీచింతా కృష్ణమూర్తిగారు మహానంది లో ఉండటం వల్ల వారి సహాయము అడిగాము. వారు సహృదయముతో అక్కడ ఆర్యవైశ్య సత్రములో 6 రూములు బుక్ చేసినారు. వారు ఆర్యవైశ్య సత్రము కమిటీలో మెంబరు అవటంవల్ల మాకు రాయితీ ఇప్పించి మాకు సగము రేటుకే వసతి కల్పించినారు. హాయిగా ఒక గదిలో వెళ్ళిన 20 మందిమి ప్రాక్టీస్ చేసుకున్నాము. ఎవరి రూమ్‌లో వాళ్ళు విశ్రాంతి తీసుకున్నాము.



టిఫిన్ టైమ్‌కు టిఫిన్, భోజనం టైమ్‌కు భోజనం చేస్తూ ఎలాంటి బాధ్యతలు లేకుండా కేవలం యోగం చేసుకున్నాము ఆ మూడు రోజులు,

మార్చ్ 4న 16 మందిమి పిడుగురాళ్ళలో సాయంత్రం 4గం॥లకు బయలుదేరి నరసరావుపేట లో శ్రీమతి దేవరశెట్టి విజయలక్ష్మిగారి ఇంట్లో దిగి ఆరోజు జనరల్ ప్రాక్టీస్ చేసుకొని వారి ఆతిధ్యం స్వీకరించి 5వ తారీఖు ఉదయాన్నే మహానందికి ట్రైన్ లో వెళ్ళాము. మహానందిలో కె.సుబ్బారెడ్డిగారు, రాజమోహన్‌గారు ట్రైన్ వద్దకు వచ్చి మహానంది వెళ్ళుటకు అవసరమైన ఏర్పాట్లను చేశారు. వారు ఆ మూడురోజులు మాతోనే ఉండి కార్యక్రమములలో పాల్గొన్నారు.

పిడుగురాళ్ళ లో ఉన్నప్పుడు ఆశ్రమానికి టైమ్‌కు రావటం ఏవో కోర్సులు చేసుకోవటం వెళ్ళి పోవటం జరుగుతుంది. కానీ ఇలాంటి సమావేశములో ఒకేచోట కోర్సులు చేసుకున్న తరువాత విరామ సమయంలో అందరము ఆప్యాయతతో అనుభవములను వంచుకొనుట వలన చాల అనందముగ గడచుటయేగాక స్నేహబంధము, ఆప్యాయతలు పెరిగినవి. చాల బాగున్నది.

జె.నారాయణమూర్తి.

మహానందిలో మూడురోజుల యోగనమావేశములు ఏర్పాటుచేశాము చలపతిగారు మీరు వస్తారా అని వి.యల్.యన్.మూర్తిగారు ఫోన్ చేశారు. ఓ మహద్భాగ్యం అంతకన్నా కావల్సిందేముంది అని నేను 5వ తారీఖు ఉదయాన్నే బయలుదేరి మధ్యాహ్నానికల్లా మహానంది చేరాను.

కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన చికాకులు, పదేపదే విరామము లేకుండా మ్రోగు ఫోనులు, నిరంతరాయంగా కొనసాగే

ఒక రకమైన యాంత్రిక జీవితం నుంచి ఆటవిడుపులా సాధనపై దృష్టి కేంద్రీకరించుకొనేలా శ్రీగురుదేవుల సన్నిధిని, వారి నిర్మల జ్ఞానప్రదాయకములయిన కోర్సులపై వ్యాఖ్యానములను వినగలిగే అద్భుతావకాశమే మహానంది యాత్రగా అవరూవంగా మాకు లభించింది.

5వ తారీఖు పౌర్ణమి, ఆరోజు సాయంత్రం 4గంటలనుండి **5-30** వరకు ఈ ప్రోగ్రామ్‌లో చేయబోయే "ఆరా కోర్స్, "మాస్టర్స్ న్యూమోడెల్ డెవెలప్‌మెంట్ కోర్స్"ల గురించి శ్రీజె.నారాయణమూర్తిగారు వివరించారు.

ముందుగా మహానంది మనము ఎందుకు వచ్చాము, దీనికేమయినా విశేషమున్నదా! అనే విషయము ముందుగా తెలుసుకుందాము అని ఈ విధంగా చెప్పారు. మహానంది చేరాలంటే ముందు మనము నంద్యాల దాటాలి. ఈ రెండు పురముల పేర్లు చాల విశిష్టతను పొంది ఉన్నాయి.

నంద్యాల = నన్ - దీ -ఆల్

**non - thee - All**

**non** = నన్ = ఎవ్వరూ లేరు

**thee** = దీ = నీవొక్కడివే

**All** = ఆల్ = అందరిలో

అందరిలో ఉన్నది నీవొక్కడివే మరి ఎవ్వరూ లేరు.

"ఉన్నది నీవొక్కడివే మరి ఎవ్వరూ లేరు" అనే స్థాయిని సూచిస్తుంది "నంద్యాల" అనే పేరు. ఉన్నది నేనొక్కడినే. మీరు ఉన్నారు అనుకొనుటయే "మాయ". మీరు నన్ను శరణు జొచ్చుతే మీకు గల జన్మబంధములనుండి మీకు విముక్తి కలిగిస్తాను, అని శ్రీకృష్ణుడు తన భగవద్గీతలో చెప్పినాడు.

కాని నంద్యాల దాటితేనే మహానంది వస్తుంది. మరి "మహానంది"



అంటే ఏమిటో చూద్దాము.

మహా - నన్ - దీ =

మహా = అందరికంటే గొప్పది పరబ్రహ్మం. దానినే "మహా" అంటాము. దానిని దాట శక్యము కాదు. అది ఇంక ఏమాత్రము విభజింపబడని అతి సూక్ష్మ ద్రవ్యరాశి అయి ఉన్న స్థితి.

ఆ మహా స్థితిలో దాని అంతరముగ "నన్" స్థితి. ఆ "మహానన్" స్థితిలో ఉన్నది **thee** ఒక్కటే. అదియే పరబ్రహ్మ ఆవరణ.

విశ్వావరణలో ఉన్న ప్రతివారిని ఆ పరబ్రహ్మ ఆవరణలో తనంత వారిని చేయుటయే మాస్టరుగారి సంకల్పము.

మీరు, మీ ఉనికి - నిజము. మీలోగల సంకల్ప, ఇచ్ఛా, ధారణా శక్తులను ఆధారము చేసుకొని నాఅంతవారవవచ్చు. దానికి ఒక మార్గమును చెబుతాను అని చెప్పినవారు మాస్టర్‌గారు. "మహానన్" లెవెల్ లోనే తనంత వారిని తయారుచేయవలయునని సంకల్పించారు. మనము చేరవలసిన లెవెల్‌నే "మహానంది" అంటాము.

"కుంభకోణము" చేరవలయునన్న "మాయవరం" దాటాలి. పిడుగురాళ్ళ చేరవలయునన్న ఒక వైపున "బ్రాహ్మణపల్లి", ఇంకొకవైపున "నెమలిపురి" (లేక) కోటనెమలిపురి" దాటవలయును. ఈ రెండు వూళ్ళు సృష్టి స్థితిని దానికి ఉన్న కోటను సూచిస్తాయి. నెమలి బ్రహ్మవాహనము. మనలో ఉన్నది బ్రహ్మము. దానికి వాహనము మన శరీరము.

పిడుగు రాళ్ళ - పిడుగు రేల

రేలా అనగా గుంపు. పిడుగురేలా అనగా పిడుగుల లాంటి వారి గుంపు. ఆధ్యాత్మిక పిడుగులు ఉండే ఊరే పిడుగురాళ్ళ.

అదే విధంగా నంద్యాల దాటితే మహానందీ వస్తుంది.

అందుకే ఈ మహానంది పట్టణమును మనము ఎన్నుకున్నామేమో! ఆలోచించాలి, అని వివరించారు.

"ఆరా" కోర్స్ గురించి ఈ విధంగా చెప్పారు.

ప్రతి మనిషి చుట్టూ ఆరా ఉంటుంది. ఆరా అనగా ఒక వెలుగుల ఆవరణ. మన రూపములోనికి దీనినుండి నిరంతరము ప్రకాశములు ప్రవేశిస్తూఉంటాయి. అదేవిధంగా మననుండి మనము వ్యర్థపదార్థములను విడిచిపెడుతుంటాము. మనలోపలికి వచ్చేవిగాని, మననుండి వెళ్ళేవిగాని నిరంతరము ఉంటునే ఉంటాయి. ఈ రెండింటి ఉనికే మనచుట్టూ ఉన్న వెలుగుల ఆవరణ.

ప్రతి ప్రాణి శరీరాన్ని ఆవరించి ఒక కాంతి వలయము ఉంటుంది. అది ప్రాణం ఉన్నంతవరకే ఉంటుంది. దీనినే వర్చస్సు అని కూడా అంటారు. ఫలానా వ్యక్తి ముఖంలో మంచి వర్చస్సు ఉంది అంటుంటాము. అది ఎవరికైనా ఉండేదే. కానీ ఈ ''ఆరా'' సాధనచేసేవారికి మాత్రమే కనిపిస్తుంది. ఈ ఆరాను బట్టి వ్యక్తి గుణగణాలు తెలుస్తాయి. సాధనా స్థాయినిబట్టి ఆరాలోని రంగులు మారుతాయి.

ఈ ఆవరణ ఎందుకు ఏర్పడుతుంది? ప్రతివానికి ఒక రాశి చక్రము ఉంటుంది అని మనము చెప్పుకున్నాము. ఆ రాశి చక్రము రెండు భాగములు. రాశిచక్రము మొత్తము **16**గదులు అయితే **16** గదులలో **4**గవ వంతు అయిన **4** గదుల ఆవరణ మానవ రూపము. అది రాశి చక్రములోపలి భాగము. మిగిలిన **12**గదుల ఆవరణ మానవ రూపము చుట్టూ ఉన్న ''ఆరా''. ఈ ''ఆరా''నే మానవుని క్రియావిధానమును నడుపును. ఒక మానవునకు **172** లెవెల్స్‌లో ఈ రాశి చక్రము ఉన్నది. అనగా రూపనిర్మాణ ఆవరణ, దానిచుట్టూ "ఆరా" ఉన్నది. మనచుట్టూ ఉండి మనలను ఉత్తేజపరచే ఈ "ఆరా"ను శక్తివంతమైన ఆధ్యాత్మిక తరంగ ప్రసారానికి అనువైన మాధ్యమంగా తీర్చి దిద్దుటకొరకు ఈ కోర్సు ఇవ్వబడినది. ఈ కోర్సునకు ఇంకొక నామము కూడా ఇవ్వబడినది. దానినే "గాడ్స్



రెగ్యులేషన్'' అని కూడా అంటారు. మన రాశిచక్రములోగల లోపలి నాలుగు గదుల ఆవరణ పోను మిగిలిన **12** గదుల ఆవరణను **12** భాగములు చేసి రాశులని-వాటికి అధిపతులుగా గ్రహములను నియమించి, **27** భాగములు చేసి నక్షత్రములని, **12** డిగ్రీల ఆవరణలుగా చేసి తిధులు అని వాటి అధిపతులని చేసి ఆయా ఆవరణల శక్తులను, ఆ శక్తి అధిపతులుగా నిర్ణయించిరి. ఈ శక్తులను రెగ్యులేట్ చేయవలసి ఉన్నది. అందువల్ల ఈకోర్సును గాడ్స్ రెగ్యులేషన్ అని అన్నారు.

ఈ కోర్స్ ద్వారా గతములో ఉన్న డైరెక్ట్‌లైన్ "న్యూ డైరెక్ట్ లైన్'' గా లీడ్ తీసుకొనుట జరుగును.

సాధకుని ఆరాలో ఉన్న దేవతా సంబంధమయిన తెల్లగా మెరిసే వెలుగులు రూప స్థితికి అంటించు ప్రేరణలను ఆరా నుండి ఖచ్చితముగ వేగవంతముగ దూరముగా నెట్టివేయుట జరుగును.

ఆరాలో గల రకరకముల గ్రూపులలోని అతి సూక్ష్మ స్థితుల వలన ఏర్పడు రూపస్థితుల క్రమబద్ధీకరణలను లేకుండాచేయును.

ఆరా లోని బ్లేజింగ్స్ వలన ఏర్పడు విధిని (తప్పింపరాని క్రియావిధానములను) నిరోధించును.

ఇండివిద్యువల్ పోగొట్టుకొనిన తన స్వతస్సిద్ధ స్థితిని మరల పొందుచూ తన ఇండిపెండెన్స్‌ను ఉన్నత పరచుకొనును.

ఈ విధముగా తన తనమును ఉన్నత పరచుకొనుటకు గాను ''ఆరాకోర్స్'' లోని ప్రతినామము తరువాత కొన్ని మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్ కోర్స్‌లోని నామములు చేయవలసి ఉన్నది.

మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ నామములను కూడా చేయుట మయినది.

కోర్స్ చేయుచున్నంతసేపు ప్రాసెస్‌లు జరుగుచున్నంత కాలము ప్రతి సాధకుడు యోగ సమాధి స్థితిని అనుభవించుట జరిగినది.

ఈ విధమయిన అనుభవములు వచ్చుట మాఅదృష్టము.

ఇక మూడవరోజు "న్యూమోడెల్ డెవెలప్‌మెంట్ కోర్స్" ను చేయించారు. ఈ కోర్స్ గురించి ఈ క్రింది విధంగా వివరించారు.

మనకు మనమూలములో ఉన్న ఇండివిడ్యువ్యాలిటీ కి ఎన్నో మునుగులతో అనేక ఆవరణలను కలిగి ఉన్నది. అది విశ్వములోపరిణామము చెందుటకు వచ్చినది. అది మినరల్‌గా, వెజిటబుల్‌గా, యానిమల్‌గా ఉండి చివరకు ఒక మానవ రూపమును పొందినది. ఇది ఇప్పుడు ఆ ఇండివిడ్యువల్‌కు ఉన్నటువంటి మౌల్డ్ . ఈ మానవ రూపములో అనేక తొడుగులను ధరించుచూ పరిణామమును పొందుచున్నది. ఇక్కడ ఈ పరిణామ దశలో అంతులేని కాలముగా నిలచిపోయినది. ఈ నిలచిపోయిన ఈ ఆకృతికంటే ఉన్నతమైన స్థితి ఇంకొకటి ఉన్నది. దానిని పొందుటకు గాను మనము ఏమి చేయాలో ఈ కోర్స్ సూచిస్తుంది.

యం.టి.ఎ. అంటే ఏమిటో తెలుసుకోవాలి. మనకు అనేక తొడుగులు ఉన్నవని చెప్పుకున్నాము. ప్రతి తొడుగు ఒక ఆకారమే. ఆ ఆకారమును నడుపు జ్ఞానము లేక జ్ఞాని ఉంటాడు. ఆ జ్ఞాని ఆజ్ఞల ప్రకారమే ఆరూపము నడచుకొనును. వానినే మనము మాస్టర్ అంటాము. ఆ మాస్టర్ ప్రతి కల్పములో అనేక తొడుగులతో చివరగా స్థూలరూపమును పొంది ప్రకృతిలో అనేక మార్పులకు గురి అయి పరిణతిని పొందును. ఒక కల్పములో ఆ కల్పకాలము ఇవ్వగల మార్పులను గ్రహించి క్రమముగ తన మూలమునకు చేరును. ఈ విధముగ మనలోని మాస్టర్ లేక మనలను నడుపు అంశ పరిణతితో తన ఆది స్థితికి చేరుటను "మాస్టర్ ట్రాన్స్‌ఫార్మ్‌డ్ ఆది" అంటాము.

ఈ విధమైన అవగాహన రావాలంటే మనము మన ఫిజికల్ మాస్టర్ ను ఫాలో కావాలి. ఫిజికల్ మాస్టర్ (హయ్యర్)గారు ఇచ్చు సూచనలను అనుసరించాలి. మనము సాధనలో గమనిగా ఉంటేగాని ఆ సూచనలు మనకు అందవు. అంతర్‌గమనికను అలవాటు చేసుకోవాలి.



ప్రతి వానికి "రూపము", దీనితోటిపాటు "అరూపము" ఉంటుందనే విషయము తెలుసుకోవాలి. ఆ "అరూపమే" మన "రూప"సామర్ధ్యమునకు మూలము అని తెలుసుకోవాలి. ఆ అరూపములోని అనేక స్థాయిలను మనము గమనించాలి.

eTqýË –q• nV¾+¿±sÁÔÁ¾ê Tπ( **haughty temper)** ను గమనించాలి. దానివలన మనము పొందే నష్టములను గమనించాలి. అహంకారమును గమనించాలి. అది ఎట్లా ఉంటుందో చిన్న ఉదాహరణ- సామాన్యంగా ఇతరుల సయోధ్యత కొరకు మనము "సింపథెటిక్ కోఆపరేషన్ " నామము చేస్తాము. ఈనామము చేసేటప్పుడు మనము ఇతరులు మన ఎడ సంఘీభావముతో ఉండి అనుకూలముగా ఉండాలి అని అనుకుంటాము. ఇది అహంకారాత్మ క్రియావిధానము. అట్లుగాక ఇతరుల ఎడ నేను దయతో ఉండులాగును ఇతరుల మనస్తత్వములకు అనుకూలముగా నా క్రియావిధానము ఉండునట్లుగా ఉండాలి అని భావించిన అది అహంకార రహిత యోచన. ఈ విధమైన ఆలోచన ఎంతమందిలో ఉంటుంది?

నిర్వాణాకు అవసరమైన సూచనలను ఎవ్వరైతే ఇవ్వగలరో వారే ఆత్మాంశలకు సూచలను ఇవ్వగల స్వతంత్రమును గలిగి ఉందురు.

ఇంతకుముందు జరిగిన ప్రతి అనుభవము మన ఆరిజిన్ ను అనుసరించియే వచ్చుచున్నవనే విషయమును గమనించాలి.

మనము డైరెక్ట్ లైన్ ను ఫాలో అవాలి అంటే విశ్వావరణ నుండి లేక మన బాహ్యమునుండి వచ్చు సూచనలకు దూరముగా ఉండాలి. మన అహంకారాత్మను ఫాలో కాకూడదు. ఇక్కడ బాహ్యము అనగా మనలో నున్న కాస్మిక్ అస్థిత్వములు మనలోపలనుండే మన ఆధ్యాత్మిక ఉన్నతిని నిరోధించు ఆలోచనలను ఇవ్వగలవు. మన ఆరిజిన్ నుండి వచ్చు సలహాలను ఫాలో అవాలి. వాటిని ఫాలో అవాలి అంటే ముందుగా వాటిని విశ్లేషణ చేయగలగాలి. ఇది సాధన వలననే సాధ్యము.

ఆర్యవైశ్య సత్రంలోవారికై కేటాయించిన రూమ్‌లో **21** మంది యోగమిత్రులకూ ఆగది ఎంతో అమరికగా సరిపోవడం విశేషం. ఎంతో ప్రభావవంతమైన శక్తి తరంగాలు ఈ కోర్సులో పాల్గొన్న యోగమిత్రులందరికీ ప్రసారమైనది. ఒక శక్తివంతమైన క్షేత్ర **powerful electro magnetic field** లో యోగావర్క్ జరగటం అనుభవమైనది.

ఈ నాలుగు రోజులలో సాధకులు ఎన్నో యోగసంబంధ ప్రశ్నలు అడగటము వారు సమాధానము చెప్పటం జరిగింది. అవన్నీ ఇప్పుడు వ్రాస్తే ఈ మాగజైన్ లో పేజీలు సరిపోవు. వాటిలో ముఖ్యమైనవి సాధకులలో జిజ్ఞాస రేకెత్తించేవి అయిన రెండు ప్రశ్నలను వారు వేశారు. సాధకులకు జిజ్ఞాస రేకెత్తించే ప్రశ్నలను వేసి వారిచే ప్రయత్నింపచేసి, సవివరంగా సమాధానాలనివ్వడం అన్నది బోధనలోని ఒక విశేషప్రక్రియ. ఈ విధంగా రెండు ప్రశ్నలను వారి సమాధానములను మాకు అందించారు. ఆ వివరాలలోకి వెళ్తే ఆ ప్రశ్నలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

**1.** శ్రీ జానపాటి నారాయణమూర్తిగారు యోగములో చేరిన క్రొత్తలలో వారి గురువుగారు శ్రీజె.కె.యం.గారు నెం.వన్. అని జపనామము ఇచ్చినారు. ఆ నామమును ప్రాక్టీస్ చేసిన ప్రాణా ఫ్లో బాగా వచ్చినది. ఆ తరువాత "గాయిత్రీ" జపము చేసినను ప్రాణా ఫ్లో అంతే ఉన్నది. అత్యున్నతమైన గాయిత్రీ మంత్రము లేక రామనామము మొదలగునవి ఉన్నవి కదా! ఈ నామ జపములలో ఏది చేసినా ఒకే అనుభూతి కలుగుచున్నది కదా! అవి ఎంతోమందిని తరించినట్లుగా చెప్పుచుండగా ఇప్పుడు మరియొకరి పేరుతో క్రొత్త జపమును ప్రవేశపెట్టవలసిన అవసరమేమొచ్చినది. వాటికీ దీనికి గల తేడా ఏమిటి? అని జె.యన్.యం.గారు వారి గురువుగారిని అడిగినారు. వారు "నీకే తెలుస్తుంది"లే ఇదే చేస్తూ ఉండు అన్నారు. ఇప్పుడు అదే ప్రశ్నను జె.యన్.యం.గారు వారి శిష్యులను అడిగినారు.



**2.** జె.యన్.యం.గారు వారి గురువుగారిని అడిగిన రెండవ ప్రశ్న. ఒక చిన్న ఆవరణలోని అయస్కాంతము ఒక పెద్ద అయస్కాంతమును తన అధీనములోనికి తెచ్చుకొనుట ఏ విధంగా కుదురుతుంది? ఒక స్త్రీ తన మహాత్యముతో సూర్యగమనమును ఎట్లు ఆపగలదు? దీనిని ఏవిధముగ జస్టిఫై చేయాలి? అనసూయ తన సామర్ధ్యముతో లోకపాలకులను తన ఇష్టప్రకారము తన అధీనములో ఎట్లా అట్టేపెట్టగలిగినది?

దీనికి వారి గురువుగారు ప్రశ్న నీది, సమాధానము కూడా నీకే తెలుస్తుంది, ఆలోచించు అని అన్నారు. అదే ప్రశ్నను ఇప్పుడు జె.యన్.యం.గారు మనకు ఇచ్చారు.

వారు ఇచ్చిన సమాధానములను రాబోవు సంచికలో ఇవ్వబడును. అంతవరకు పాఠకులు కూడా ఆలోచించండి.

## శ్రీగురు సన్నిధి-"నిధీ-పెన్నిధీ"!

**8-3-2015** ఆదివారం ఉదయాన్నే రెండువ్యానులలో మహానంది నుంచి బయలు దేరాం- అహోబిలం-శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి మఠం-జ్యోతుల- శ్రీకాశిరెడ్డినాయన సిద్ధాశ్రమం-యాగంటి లను దర్శించాము. ఈ ప్రయాణంలో విశేషాలు . . . . . ఈ క్రింద

విజ్ఞానం, అనుభవపూర్వకమైన వ్యాఖ్యలు-వాటివల్ల కలిగే స్పష్టత మనకు ఎంతో మానసిక స్థిరత్వాన్ని, మన మార్గంపై అచంచల విశ్వాసాన్నీ కలుగజేసింది.

సాంకేతిక కృత్రిమత్వానికి తావులేని కొన్ని నిశ్శబ్దసందేశాలను, డైరెక్ట్ సమాధానాలను, అంతస్ఫురణ(**intution**)లను మనకు అందిస్తుంది మహనీయుల సన్నిధీ . . . . అక్కడ నేర్చుకునే విషయాలు కనువిప్పుకలిగించి మనకు వంటపట్టేలా చేసే ప్రత్యక్షానుభవాలను యోగమిత్రులం ఒకరితో ఒకరు పంచుకోవడంకూడా ఈ మహానంది యాత్రలో ఒక మహావకాశము.

**అహము దాని వన్నె చిన్నెలు :** మనలోని అహం - తన ఉనికిని చాటి చెప్పుకునేందుకు కొన్ని ప్రత్యేకతలని కనబరుస్తుంది. తన అనుభవాలు ఎంత ఎంత గొప్పవో తన ఉనికిని చెప్పు కునేందుకు సర్వవిధాల యత్నిస్తుంది. ఎవరయినా వాటిని సమన్వయపరచ చూస్తే - కించబడుతుంది. ఐతే ఈ అనుభవాలకు మూలం ఏమిటో-దేనివల్ల మనకు కలుగుతున్నాయో! మనకు గురువుయందు గురి, శ్రద్ధ, వారి వాక్కులను తు.చ. తప్పకుండా యధాతధంగా ఎలాంటి మార్పులు-చేర్పులూ లేకుండా- చేయకుండా పాటింపచేసి తద్వారా మనల్ని మనవిశ్వాసాన్ని బలపరచి-మరొకపైమెట్టు పైకి చేర్చే ఉపకరణాలు మాత్రమే. ఈ అనుభవాలను గుర్తిస్తూ ముందుకు సాగి పోవాలి. ఐతే ఈ అనుభవసారాన్ని వంటబట్టించుకొని జీర్ణించుకోవాలి. కొన్ని చూసి నేర్చుకోవాలి, కొన్ని తెలునుకోవాలి. . . . మరికొన్ని యితరుల అనుభవాలనుండి గ్రహించాలి.

కొన్ని దివ్యత్వ లక్షణాలు-అసంకల్పితంగా ప్రకటితమౌతే - కొన్ని మహనీయులు - తమఅంతరంగాన్ని - ఆంతర్యాన్నిచిత్రికపట్టి మెరుగు దిద్దేందుకు అనుగ్రహంగా అనుభవరూపంలో వర్షిస్తారు. అది వారి సంకల్పమేగాని మనగొప్పదనంవల్లకాదని గ్రహించగల్గితే అణకువ, వినయము,మనలో అలవడతాయి. మధ్య మధ్యలో 'ఇది మనకు తెలుసు' దీన్ని మనం యిదివరకే విన్నా అంటూ అహం కల్పించే అవరోధాలు **(mental blocks)** అదిచేసే ట్రిక్కులను జాగ్రత్తగా అధిగమించగల్గుతాం. అదీ వారి దయ వల్లే!

## కన్సల్టేషన్ ద్వారా సందేహ నివారణ:

ఎక్కడ ప్రశ్న ఉదయిస్తుందో- అక్కడే సమాధానం లభిస్తుంది! అన్నవాక్యం మనలో అలవడాల్సిన శ్రద్ధనీ - ప్రతిదీ అడిగి- వెంటనే సందేహాలను నివారించుకోవాలనే కుతూహలాన్ని ఆత్రుతనూ అధిగమించి అంతర్ముఖులం అవటం ద్వారా లోపలినుంచే అతఃస్ఫురణ **(intution)**ద్వారా లభించే వీలు కలదుఅనీ, తన హయ్యర్ తోనో తన ఫిజికల్మాస్టర్ గారి హయ్యర్తోనో కనెక్ట్ అయి వారితో కన్సల్ట్ అయితే సమాధానాలు అందుతాయి అనే గొప్ప ఆధ్యాత్మిక మూల సూత్రాన్ని తెలియజేసారు.

వారినుండి వెలువడే ప్రజ్ఞా కిరణాలు మనలోని మనధీశక్తిని, ధారణను, కారణశరీరం వరకు ఉద్దీపింపజేసి కొన్ని విషయాలను మనకే భాసింపచేస్తాయి. దీనికి ముఖ్యంగా అలవడాల్సిన లక్షణం, "మౌనం"! దర్శన, స్పర్శన, భాషణాదులు ద్వారా వారు ప్రసరించే అనుగ్రహం-జ్ఞానం.

ఒక భ్రమరం కీటకాన్ని తనగూటిలో ఉంచి "ఝుం" అంటూ చివరకు దానిని కూడా తనలా మార్చుకున్నట్లు గానే- మహనీయుల ఉనికి, సన్నిధి, దృష్టి మనలను ఉద్ధరించటానికే అన్న విషయం మన అనుభవంలోనికి వస్తుంది!

## శ్రీగురుదేవుల అంతర్యామిత్వం:

నాకు కలిగే సందేహాలను, ఏర్పడే సమస్యలకూ-శ్రీగురువుగారికి లోపలే నివేదించి, వారినుంచి ప్రత్యుత్తరాన్ని, సహాయాన్ని పొందుతున్నానని ఒక ఒక యోగ మిత్రులు అంటే -

తమ జీవితంలో ప్రతిసన్నివేశాన్ని సంఘటననీ ఒక క్రమ విధానంలోకి అనూహ్యంగా ఆర్గనైజ్ చేస్తున్న "శక్తి" గురించి మరొకరు -

మనమే మరచిపోయి ఆదమరచిన సన్నివేశాలను అంతర్యామిగా వారుగుర్తుచేసినప్పుడు మనకి గలిగే థ్రిల్ . . . .

ఆపదలోను, సంకట పరిస్థితులలోను-ఒక్కసారి విన్నవించుకోగానే సర్వ వ్యాపకులైన వారు ఎలా ఆదుకున్నది.....

ఇలాంటి అనుభవాలను సవివరంగా అందరితో పంచుకుంటుంటే కలిగిన ఆనందం మనం మన ఊరిలో ఉండి ధ్యానంచేసుకుంటుంటే కలుగదు. ధ్యానంపై శ్రద్ధ, ఆప్యాయత పెరిగి

మరింత ఉత్సాహంగా సాధన చేసుకొనుటకు ఈ యాత్ర చాల ఉపకరించింది.

అతిమానస ప్రజ్ఞలో శ్రీజె.యస్.యం. గారి గురువుగారు జె.కె.యం.గారు ఉండి వారి స్థూలశరీరం ద్వారా తెలియజేసిన అనేక విషయములను, తమ మధుర జ్ఞాపకాలను ఒళ్ళు గగుర్పొడిచే అనుభవాలను మాతో పంచుకున్న విధానము మాకు జ్ఞానప్రదముగ ఉన్నవి. ఇలాంటి చాల విషయములను వారు మాకు తెలియజేసిరి.

యాగంటి నుండి నంద్యాల చేరుకునేసరికి రాత్రి 9-45గం॥ అయినది. శ్రీసుబ్బారెడ్డిగారు ఎంతో ప్రేమతోఆతిథ్యం ఇవ్వటం జరిగింది. నంద్యాలనుండే నేను హైదరాబాద్ బయలుదేరాను. మరుసటి రోజు ఉదయాన్నే రైల్లో మిగిలిన వారు నరసరావుపేట వెళ్ళారు. ఆరోజు, మరునటి రోజు నరసరావుపేటలో శ్రీఎ.ఎ.రామశర్మగారింట్లో ఉండి పిడుగురాళ్ళ వెళ్లారు మిగిలినవారు.

మన యాంత్రికమైన హడావుడితో నిండిన దైనందిన జీవితాలలో ఇటువంటివి- ఎడారిలో నీటిచెలమ(Oasis) ఒయాసిస్ లాంటివి! సేదతీరి మరింత నూతనోత్సాహంతో సాధనవైపుకు మనలను నడిపిస్తాయి గనుక-మధ్యమధ్యన ఇలాంటి ''విరామం''-ఎంతో ఉపకారిగా 'శ్రీగురుసన్నిధి నిరంతరాయంగా' పొందేదుకు సహాయకారు లౌతాయనిపించింది.

ఇట్లు
మీ స్నేహితుడు
చలపతి-హైదరాబాద్



# The Economy of human life

## శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రి అనువాదము

# నీతి నిధి

నీతి నిధి అను గ్రంధమునకు మూలము **"The Economy of human life"**. ఈ గ్రంధము 1751వ సం॥నుండి 1812 నాటికి ఆంగ్లభాషలో 50 పర్యాయములు ముద్రితమయ్యేనట. ఆంగ్లభాషయందు గాక ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, వేల్స్ మొదలగు దేశముల యందాభాషల లోనికి పరివర్తితమై బహు ప్రచారమును గాంచెనట. తేటగా, సూటిగా, సూక్ష్మముగా సదృఢముగా మానవ జీవిత నిబంధనలను చెప్పుటలో ఈ గ్రంధము అద్వితీయమైనది. ఈ గ్రంధ ఆంగ్లానువాదకారుడు చస్టర్‌ఫీల్డ్ ప్రభువునకు వ్రాసిన ఉత్తరమును బట్టి మూలగ్రంధోపలబ్ధి కధ తెలియుచున్నది. ప్రాచీనుడగు బ్రాహ్మణుడు ఈగ్రంధమును రచించెనని అతడు వ్రాసెను. ఆ మూలము ఏభాషయందు ఉన్నదో వ్రాయలేదు.

ఈ గ్రంధమునకు మూల కర్త ''కాన్ ఫ్యూషియన్''అను చైనీయుడని చెప్పెదరు. ఇది ప్రాచీనకాలపు బ్రామినుల (బ్రాహ్మణుల) భాషలోనికి పరివర్తితమయ్యేను. అలగ్జాండరు చక్రవర్తికి బహుకాలమునకు పూర్వము 'డాండమిన్' అను బ్రామినుని (బ్రాహ్మణుని)చే రచించబడినదని మరికొందరనుచున్నారు. ఏది ఏమయినప్పటికి ఇది బహుప్రాచీనమైనది, యుత్కృష్ట మైనది.

మా మిత్రులు బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారొకప్పుడు ఆంగ్లభాషలోనున్న యాగ్రంధమునెరిగించి తెలిగింప నన్ను ప్రోత్సాహపరచిరి. ఆంగ్లభాషనేరనివాడనయినను నేనా గ్రంధమును గొంత చదివించుకొని విని దానియుత్కృష్టత కచ్చెరువంది తెనిగింతునుగాక

యని వ్రానితిని.

అప్పుడే బి.యే. ప్లానయిన ఒక మిత్రునిచే పై గ్రంధమునకు దెలుగు టీక వ్రాయించుకొంటిని. వారు వ్రాసిన టీక మూలమును గొంతవరకర్ధము చేసుకొనుటకు మాత్రమే నాకుపపకరించినది. దానిని చెంతనుంచుకొని మా తమ్ముడు చిరంజీవి - చంద్రశేఖర శాస్త్రి (యల్.యం.పి.) తోడ్పాటుతో క్రొత్తగా దీర్చిదిద్ది నేనీ తెలుగు రచన చేసితిని. మూలానుగుణముగనే ఈ తెలుగు చేత యుండును.

ఆంగ్లమున దీనికి **"The Economy of human life"** అని పేరున్నది. ''మానవ జీవిత నిబంధనము'' దానికి సరిఅయిన తెలుగయినను ఆ పేరంత నసిగా లేదని 'నీతి నిధి' అని మార్చితిని.

అక్షయతృతీయ

**14-5-1926** వేటూరి ప్రభాకరశాస్త్రి

ఈ గ్రంధములోని విషయములు సాధకుని సాంఘీక జీవనవిధానమునకు ఉపకరించునని దీని ప్రాధన్యతను గుర్తించి సాధకలకు అందించు ప్రయత్నము చేయుచున్నాను. (ఎడిటర్)

### అవతరణిక:

వాయువాహన మెక్కి యాయన యనంతమయిన విశ్వమున వాహ్యాళి వెడలి తన సంకల్పములను సమకూర్చుకొనుచున్నాడు.

ఆజ్ఞ, అనుగ్రహము, అందము, ఆయన హస్తమునుండి అవతరించుచున్నవి.

ఆయన కార్యములందెల్ల విజ్ఞానము వెల్లివిరియుచున్నది. కాని మానవబుద్ధి దాని నవగతము చేసుకొనలేకున్నది.

స్వప్నమువలె జ్ఞానచ్ఛాయ మానవుని మనసుమీద నుండి దాటిపోవుచున్నది. దానిని మానవుడు చీకటి చూపున జూచుచున్నాడు;



తర్కించి భ్రమయుచున్నాడు.

కాని యాభగవంతని విజ్ఞానము దేవలోకప్రకాశ మనదగినది. ఆయునకు నందేహ వితర్కములు లేవు. ఆయున మననప్పు సత్యమునకాటపట్టు.

ధర్మము, దయ, ఆయున యాస్థానమున నదనువేచి యుండును. ఔదార్య ప్రేమలు ఆయన ముఖవిలాసములు.

కీర్తియందా ప్రభువునకు నీ డెవ్వరు? శక్తియం దాసర్వశక్తునకు సాటి యేది? జ్ఞానమం దాసర్వజ్ఞునకు సమాన మెక్కడ? సౌశీల్యమం దాయనకు సరి కలదా?

### అవతరణిక:

నరుడా! అట్టివాడుసుమా నిన్ను సృష్టించినవాడు! ఈలోకమున నీ యునికిని నిర్ణయించినవాడాయనయే సుమా! ఈ మనశ్శక్తులను నీకనుగ్రహించినవాడాయునయే నువూ! నీ దేహవు సృష్టి వైచిత్ర్యమాయన చేతిపనియే సుమా!

కాబట్టి యాయన యాజ్ఞాపనల నాలకింపుము. అవి యపార కరుణాపూరితములు. వాని ననువర్తించితివా నీవు నీయాత్మకు శాంతి సౌఖ్యములను సమకూర్చుకొందువు.

# నీతి నిధి

## ప్రథమాధ్యాయము

మానవుని ధర్మములు:

1. పర్యాలోచనము-

మానవుడా ! నీలో నీవే చర్చించుకొని యెందుకై సృష్టించబడితివో యెంచి చూచుకొనుము. నీ శక్తులను గూర్చి యోజించుకొనుము. నీకోరికలను, జేరికలను దలచుకొనుము. అట్లేని

నీవు జీవిత ధర్మముల నెఱుగగలవు. బ్రతుకు దెరువు గనుగొనగలవు.

నీవు మాటాడు ప్రతి మాటను నాఁచి యాఁచి, తూఁచి తూఁచి, చూచి, మఱి యాడుము. అట్లే నీవు చేయు ప్రతి కార్యమును నరసి యరసి, యంతరముల నూహించి యూహించి మఱియాచరింపుము. అట్లు చేసితివా చెడుగు నీ చెంతకు రాదు. అవమానము నీ యింట నడుగు పెట్టదు. పశ్చాత్తాపము నిన్ను బరికింపదు. చింత నీ చెక్కిళ్ళపైకి జేరదు.

ఆలోచన లేనివాడు తననాలుక నాచి యుంచుకొన జాలడు. వాడు విచ్చలవిడిగా నోటికి వచ్చినట్లు మాటాడును. మాటాడి యాపై దనమాటల యవ్యక్తతలో జిక్కుకొని చీకాకు పడును.

తాను దలపెట్టు కార్యమువలని ఫలము నాలోచింవక తొందరపడి పనికి దూకువాడు, కంచెకావలనుండు గుంటను గుర్తింపక కంచె మీదుగా దుమికా యా గుంటలో గూలువాని వంటివా డగును.

కాన వర్యాలోచనవు టువదేశములనుబాగుగా వినుము. అవియధిక జ్ఞాన పూరితములు. నిన్నవి సురక్షితమును సూనృతమను నగు చోటికి జేర్పగలవు.

**2. అణకువ :**

నేనే తెలివిగలవాడనని గర్వించుటకు మనుజా! నీవెవ్వడవు? నీ ప్రవీణతను గూర్చి నీవేల గర్వించెదవోయి? జ్ఞానవంతుడగుటకు మొదటి మెట్టు నాకేమియు దెలియదనుకొనుటయే సుమా! ఇతరు లీతడు తెలివిమాలినవాడని యనుకొనకుండుటకు, నీవు ముందుగా నేనే జ్ఞానవంతుడ నను దుర్గర్వాపరాధమునకు బ్రాయశ్చిత్తము చేసికొనుము.

సుపరిశుభ్రమయిన వస్త్రము సుందరాంగిని శోభింపజేయునట్లు సాధువర్తనము జ్ఞానమునలంకరించును.



వినీతుని వాక్కులు సత్యమునకు జక్కదనమిచ్చును. మితభాషిత్వ మతనిని దప్పిదములనుండి తప్పించును.

అతడు తన తెలివినే నమ్ముకొని యుండడు.మిత్రుల యుపదేశములనుగూడ జక్కగా జర్చించికైకొని తత్ఫలితములను బడయుచుండును.

తన పొగడ్త నాతడు వినడు; నమ్మడు; తనవిజ్ఞతను గనిపట్టుట కాతడు కడపటివాడు.

మేలిమునుగున సౌందర్యము సమధికమయినట్టు విన యాచ్ఛాదితములై యాతని గుణములు శోభించును.

కాని గర్విష్ఠు డగువాని గనుగొనుము. వాని పొగరుబోతు తనమును బరికింపుము. వాడు పటాటోపము గలిగి వీధులందు వెడలును. నలుదెసలు కలయజూచును. నలుగురు నన్ను జూతురుగాక యని కుతూహలపడును. గర్వభరితుడై తల నెగురవేయుచు బీదలను బ్రేమింపక పయిచూపును జూచును. అతడు తనకంటె దక్కువ వాని ననాదరమున నారయును. దీనికి దగినట్టు లాతని కంటె నెక్కువవా రాతని గర్వమును, దప్పిదమును, నీచముగా జూతురు. అపహసింతురు.

అతడితరుల సిద్ధాంతములను దృణీకరించును. తన తలపులనే నమ్మి కలఁకఁబడును.

దంభముల దలచుకొనుచు నాతడు పొంగిపోవు చుండును. తన్ను దానుబొగడుకొనుటలో, నితరులచే బొగడించుకొనుటలో, బ్రొద్దుపుచ్చుటకాతడిచ్చగించును. పరుడు చేయు ముఖస్తుతి నాతడు పరమాదరమున గబళించును. దీనికి బ్రతిగా ముఖస్తుతి చేయువాడు వానినే కబళిచును.

. . . . మిగతా మా రాబోవు సంచికలో

# మిత్ర వాక్యములు

• నీటి యందు వేయబడిన ఉప్పు, చక్కర కరిగి నీటియందంతట యెట్లు నిండి ఉండునో అదే రీతిని, భగవంత్ చింతనల తోడను, భగవత్ మహిమ (తేజస్సు) తోడను, భగవత్ ప్రత్యక్షత తోడను, మన హయ్యర్ యాక్టివిటీ తోడను, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక చింతనలతోడను మానసమును పరి పూర్ణముగ నింపుకొనవలయును. అట్లు చేయజాలితి వేని భగవత్ చైతన్యమునందు ఉత్తమ స్థాయిని పొందగలవు.

• పరబ్రహ్మమును గురించిన యోచనలతో మానసమును నింపుటకు పూర్వము మాస్టరుగారి లక్ష్యమును, యోగ మార్గ విషయములను చక్కగ జీర్ణము చేసికొనవలయును. ఆ దివ్య భావములను చక్కగ గ్రహించవలయును. చక్కగ గ్రహించిన పిమ్మట మనస్సున పూర్ణముగ వ్యాపింప చేసుకొన వలయును. అటుపైన లేశ మాత్ర మైనను కాల విలంబనము లేకయే ఆత్మ సాక్షాత్కారము లభించును. జీర్ణించుకొనుట, పూర్ణించుకొనుట, సాక్షాత్కారమును పొందుట యను నీ మూడు మాటలను జ్ఞప్తియందుంచుకొనుము.

• ద్వాదశ వర్షములనుండి భగవత్ ధ్యానమును గావించు కొనుచుండినను, నేమియు అభివృద్ధి గాంచియుండలేదు, నాకు భగవత్ సాక్షాత్కారము లభించి యుండలేదు. ఎందువలన? ''కారణ మేమైయుండును'' అని ఆపేక్షకులు మొర పెట్టుచుందురు. సంపూర్ణమగు మనఃపూర్వకతతో వారు గాఢమగు దైవ ధ్యాన పరాయణులై యుండలేదు. దివ్య తలంపులను చక్కగ జీర్ణించుకొని దివ్యోద్దేశ్యములను చక్కగ గ్రహించి మనసున నింపుకొని యుండలేదు. క్రమమగునట్టియు, నియమ బద్ధకమగునట్టియు సాధనాదులు చేయుచుండలేదు. వెలుపలికి పరిగిడు చుండెడి తలంపులను మానసిక కిరణములను చేర్చి పట్టుకొని ''ఈ క్షణముననే మేము భగవత్ సాక్షాత్కారమును సాధించెదము అని వారు ఆత్మ నిర్ధారణ చేసుకొని యున్నవారు కారు. వారు పూర్తిగా తమ మనస్సులను భగవదర్పితము చేసి యుండలేదు. తైల ధార వలె తెంపులేని



దివ్య చైతన్య ప్రవాహమును వారు కాపాడుకొని యుండలేదు.

• తెలివి తక్కువగా రెండు కుందేళ్ళ వెంట పరుగిడువాడు వాటి యందొకదానినైనను పట్టుకొన జాలనట్లు, పరస్పర విరుద్ధములగు రెండు యోచనలయందు తగుల్కొని యుండు వాడు అందొకదాని యందును జయము గాంచలేడు. ఏ మానవుడైనను పదినిముసములవరకు దైవ చింతనలు గలవాడై వెంటనే పదినిముసములవరకు విరుద్ధములగు ఐహిక చింతలయందు పడి కొట్టుకొనుచుండునేని అట్టి వాడు భగవంతుని తెలసికొనుట యందు జయమును గాంచజాలడు. గట్టి ప్రయత్నము తోడను, బలము తోడను, ఏక దీక్ష(దృష్టి) కలవాడై ఒకే కుందేలును వెంబడించి పరుగిడినచో దానిని పట్టుకొనజాలును.

అదే విధముగ ఇప్పటి వరకు ఉన్న భగవత్ చింతనా విషయము లయిన దైవారాధన మొదలగు విషయములను, మన నూతనయోగ విధానమును రెంటినీ అవలంభించినచో దేనియందును సార్ధకత పొందక రెంటికి చెడ్డ రేవడి చందముగా నిరుపయోగ సాధన యగును.

సర్వ కాలములయందును దైవ చింతననే కలిగి యుండుము. ఆ విధముగ చేయజాలినయెడల అచిరకాలముననే తప్పక భగవత్ సాక్షాత్కారమును బడయగల్గుదువు.

• భగవధ్యానమును గురించి హెచ్చరికలు, సురక్షితముగ నీ మానసము విశ్రాంతి ననుభవించుటకు గాను యెచ్చట నీకు అవధుల వలన అంతరాయములు కలుగునను భయము లేకుండునో అట్టి శాంతమగు స్తలాంతరమునకు గాని లేక గదిలోనికిగాని పొమ్ము. నీ మనోరధ సృష్టికి(నీ కొరికకు తగిన) స్థలము లభింపక పోవచ్చును. అట్టి సందర్భమున సాధ్యమైనంతవరకు తగిన స్థితి ననుసరించి పోవలయును. ఏకాంతముగ భగవంతునితోడ సంసర్గము కలిగి యుండుము. బ్రహ్మజ్ఞానమును పొందియుండుము.

సేకరణ సవరణ - జానపాటి నారాయణమూర్తి.

# మాస్టర్‌గారి డైరీలనుండి M.T.A గారి దివ్యసూచనలు

గతసంచిక తరువాయి . . . .

**5-11-1912 మీడియముల గురించి:**

మీలో కొంతమందికి నేను బహిష్కరణ శిక్ష విధించాను. ఆనాటి నుండి శిక్షాకాలం పూర్తయే వరకు మీరు ఎలాంటి ప్రాక్టీసు చేయలేదు. దీనివలన నూతన సృష్టి విధానం గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు మీకు తెలియలేదు.

మీకు దారిచూపి, మిమ్మల్ని పైకి తీసుకురావడం కోసం, సృష్టి క్రమం యొక్క బాహ్య, ఆంతరిక (వ్యష్టి- సృష్టి) వికాసాలకు సంబంధించిన ప్రాక్టీసు కోర్సులు ఇచ్చాను. వాటిని గురించి వివరంగా చెప్పాను.

ఆపైన, అత్యుత్తమ జ్ఞాన సూత్రాలను మాస్టరుగారి ద్వారా విపులంగా చెప్పాను. మీరు ఎలాంటి ఉత్సాహం కనబరచలేదు. బహిష్కరణ లాంటివి సృష్టిలో సర్వసాధారణమనీ, అది మీ కర్మఫలమనీ సరిపెట్టుకున్నారు. మీరందరూ ఈ విధంగా అనుకొంటూ వుంటే మీకు నేను ఏం విలువ ఇవ్వాలి?

వినమ్రత, ధర్మవర్తనం కలవారుగా మీరు బయటికి కనిపిస్తారు. బహిష్కరణతో మీ ఆంతరిక ప్రవృత్తికీ, బాహ్య ప్రవర్తనకూ మధ్యనున్న వైరుధ్యం బయటపడింది. ఆపైన కోపం తన్నుకుని బయటకు వచ్చింది. ఇదంతా చూసిన తర్వాత కూడా మీరు ధర్మవర్తనం కలవారని అనడం ఏమాత్రం సబబుకాదు.

మిమ్మల్ని నేను క్షుణ్ణంగా పరిశీలించాను. యోగ లక్ష్యాన్ని సాధించే దృఢ సంకల్పం మీకు లేదని మీ ప్రవర్తన వలన నాకు తేలింది. తప్పుదారిన పోతే మన గతి ఏమవుతుందనే భయం కూడా మీకు లేదు.

మాస్టరుగారు దయార్ద్ర హృదయులు, సమయం వచ్చినప్పుడు సరైన మోక్షమార్గం తప్పక చూపిస్తారు అని మీరు తేల్చుకున్నారు. ఆ సంగతి నాకు తెలుసు.

అందుచేతనే పై దురభిప్రాయం ఉన్న మీడియములను చక్కదిద్దటానికి తగిన నియమ నిబంధనలు ఏర్పరచాలని నేను నిర్ణయించుకొన్నాను.



**14-11-1912 సా. 6-45 మీడియముల గురించి:**

26-12-1912న జరిగే మీడియముల సెలక్షను అయిపోయే వరకు వాళ్ళు ఎవరికి వారు ప్రాక్టీసు చేసుకునే పద్ధతిని ఇస్తున్నాను.

తంజావూరు జిల్లా మీడియములందరూ ఈ యోగ మహిమను తెలుసుకోవాలి. ప్రతి మీడియము తన గమనికలో ఒక్క ట్రూత్‌ను మాత్రమే గ్రహించాలి. ఎప్పటికయినా ట్రూత్‌ను మాత్రమే గ్రహించాలని వాళ్లు స్థిరంగా నిర్ణయించుకోవాలి. వాళ్ల నిర్ణయాన్ని బట్టి సెలక్షన్ రోజున వాళ్ల ప్రశ్నలకు సమాధానాలు వస్తాయి.

గమనికలో అనుభూతికి అందిన ట్రూత్‌ను పాటించాలనే నిర్ణయం వాళ్లు తీసుకోవాలి. ఏ నిర్ణయం తీసుకొనని వాళ్లు సెలక్షన్ రోజున శాశ్వతంగా బహిష్కరించడం ఈ రోజు నేను తీసుకున్న నిర్ణయం.

**ముఖ్యమైన గమనిక:**

1. ఈ యోగ ప్రాక్టీస్ ఎందుకు చేస్తున్నదీ మీరు నిశ్చయంగా తెలుసుకోవాలి.
2. మోక్షమంటే ఏమిటో మీరు తెలుసుకోవాలి.
3. ఈ భూమి మీద మీరు ఎందుకు జన్మించినదీ మీరు తెలుసుకోవాలి.
4. భౌతికంగా, ఆధ్యాత్మికంగా ఎలా మెలగాలో మీరు నిర్ణయించుకోవాలి.
5. భౌతిక, ఆధ్యాత్మిక రంగాల మధ్య తేడాలను మీరు తెలుసుకోవాలి.
6. 'మనం'ను జాగ్రత్తగా పరిశీలించితే మనకూ సృష్టికర్తకూ మధ్య తేడా స్పష్టమవుతుంది. 'మనం'కు లోపల ఉన్నది ఒకటే. 'మనం'కు పైన ఉన్నది ఒకటే. ఈ రెండింటి మధ్య తేడాను నిశితంగా తెలుసుకోవాలి.
7. మీ కుటుంబంలోనే సభ్యులుగా మీ తల్లి, తండ్రి, కొడుకు, మనవడు ఎలా జన్మించారు? గతంలో వారితో మీకున్న సంబంధం ఏమిటి? ఇవి మీరు తెలుసుకోవాలి.

ఈ సొసైటీలో చేరేవాళ్లు సమాధానాలు ఎలా ఇవ్వాలని వాళ్లు అనుకుంటున్నారో తెలుసుకోవాలి. ప్రశ్నలకు ఇచ్చే సమాధానం వాళ్లు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వాళ్లకు వేయని ప్రశ్నలకు సమాధానాలను వాళ్లు నిర్ణయించకూడదు.

ఒక విషయంలో మీరు తీసుకున్న నిర్ణయం స్థిరంగా ఉండాలి. ఒక ప్రశ్నకు మొదటిసారి ఇచ్చిన సమాధానమే తర్వాత కూడా ఇవ్వాలి. సమాధానంలో ఎలాంటి తేడా రాకూడదు. దానిని గురించి చర్చించి దానికి ఇంకేమీ కలుపకూడదు.

దృఢ నిశ్చయంతో ప్రాక్టీసు చేస్తే ఒక స్థాయి నుండి మరొక స్థాయికి ఉన్నతమైన డెవలప్‌మెంట్లు వస్తాయి. (అంటే సృష్టికర్తకు మాత్రమే తెలిసిన సృష్టి రహస్యాలు మీకు తెలుస్తాయి).

ఈ న్యూలైన్‌లో బ్రహ్మ, శివుడు, విష్ణువుల ప్రసక్తి తీసుకురాకూడదు.

త్రిమూర్తుల గురించి చర్చించినా లేక వాళ్లతో పోలిక తెచ్చినా అలా చేసేవాళ్లు శాశ్వతంగా బహిష్కరించబడతారు. ఈ యోగా లైన్‌లో అన్ని ప్రశ్నలు కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దీనిలో ముఖ్యంగా సృష్టికి మూలం గురించీ, సృష్టి విధానం గురించీ చెప్పబడింది.

**21-11-1912 మీడియముల కోసం:**

నా సూచనలు జాగ్రత్తగా చదివి, మీ నైజాన్ని మార్చుకోవడానికి మీరు ప్రయత్నించాలి. యూనియన్ అంటే అసోసియేషన్. ఈ మాటకు అర్థం మీకు తెలుసు, కానీ దానిని ఆచరించరు. 1. అహంభావం, 2. అనుమానం, 3. అసూయ, 4. ఆత్రం, 5. ప్రతీకారం, 6. అధర్మం, 7. స్వోత్కర్ష (గప్పాలు).

మీకు ఈ పై లక్షణాలు వస్తున్నాయి. కానీ ఈ యోగ మహిమ మీకు తెలియడంలేదు.

1. ఈ లైను ట్రాన్స్ మీడియంల అధీనంలో ఉందనే దురభిప్రాయం మీకు ఉంది.
2. ఈ యోగానికి సంబంధించిన సూచనలను, నియమాలను మీ దేహావసరాలకు అనుకూలించే విధంగా వాడుకోవచ్చుననే దురభిప్రాయం కూడా మీకు ఉంది.
3. మీ ప్రాక్టీసు విషయంలో నా ఉదాసీనతను మీరు తేలికగా తీసుకున్నారు.
4. పాత సృష్టి సిద్ధాంతంలో కుండలిని తన వివిధ దశలను యోగికి చైతన్య స్థితిలో తెలియనిచ్చేదికాదు. ప్రస్తుతం చేస్తున్న సాధనా విధానాన్ని మీరు దానితో



పోలుస్తున్నారు. ఇది సరికాదు. (పాత సృష్టి విధానంలో కుండలిని పనిచేయడం మొదలుపెట్టినపుడు సాధకుడు జాగ్రదవస్థను కోల్పోయి, సమాధి స్థితిలోకి పోతాడు.

సాధన సమయంలో అతను పొందిన స్థితులుగానీ, అందిన రహస్యాలుగానీ జాగ్రదావస్థకు వచ్చిన తర్వాత అతనికి తెలియవు. ఈ న్యూలైను, పాత యోగ విధానం ఒకటేననే తప్పుడు భావనలో మీరు ఉన్నారు).

5. మాస్టరుగారు అనుసరించే ప్రస్తుత యోగానికి మూలం ఏమిటో తెలుసుకొనే శక్తి ఎవరికీ లేదు. కానీ శబ్దాల ద్వారా ఆ మూలాన్నీ పాత విధానానికి భిన్నమైన నూతన సృష్టి విధానాన్నీ తెలుసుకోవడానికి మీరు ప్రయత్నిస్తున్నారు.

**28-11-1912:** ఈ రోజు హాజరయిన వారందరికీ మాస్టర్స్ ఎడ్జస్టుమెంట్స్ 3 స్పెషల్ కోర్సులు ఇవ్వాలని నిశ్చయించాను. ఈ స్పెషల్ కోర్సులకు హాజరుకావాలని అందరికీ చెప్పుము.

**9-12-12 సోమవారం:** గమనిక: మీడియములు ఆహారం సరిగా తీసుకోకపోవడం వలన ప్రాక్టీసు ముందుకు సాగలేదు. కనుక రేపు ఇదే టైమ్‌కు రమ్మని చెప్పడం జరిగింది. కొంత చర్చ జరిగి VR, RRలు అనవసరమైన అభ్యంతరం లేవనెత్తడం చేత మాస్టరుగారు కోర్సు ఆపివేసి 14-11-1912న ఇచ్చిన 7 ప్రశ్నలను జాగ్రత్తగా పరిశీలించమని మీడియములకు చెప్పారు.

**10-12-1912 మంగళవారం మీడియములకు ప్రత్యేక సూచన:**

1. ప్రాక్టీసు నామాలను చర్చించకూడదు.
2. అలాంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వబడదు.
3. ఇచ్చిన భావాలను మాత్రమే తీసుకోవాలి.
4. మిగతా భావాలను చర్చకు తీసుకు రాకూడదు.

**26-12-1912** వరకు కావలసిన విషయాలు అందరికీ వివరంగా చెప్పాను. నా నిర్ణయం తెలిసి కూడా క్రితం రాత్రి కొంతమంది చర్చలు జరిపారు. అలాంటి వాళ్లకు ఇంకా ఏం చెప్పాలి?

మీడియములు ఏం నిర్ణయించుకుందీ తెలియకుండా ప్రాక్టీసు

మొదలుపెడితే ట్రాన్స్ మీడియములు వెల్లడించే విషయాలు అనవసరంగా అందరికీ తెలిసిపోతాయి. మీ భౌతిక మాస్టరుగారు మీ ప్రతిస్పందనలు, సమాధానాలు తెలియకుండానే మిమ్మల్ని ప్రాక్టీసు చేయమని చెప్పారు. అందుచేత మరో రెండు
రోజులలో 4,03,000 విత్రతి లింకులు తగ్గిస్తున్నాను.

VR, RRలకు శాశ్వత బహిష్కరణ శిక్ష విధించమని మీ మాస్టరుగారు పొరపాటున సిఫార్స్ చేశారు. కానీ నేను వాళ్లకు రెండు రోజుల శిక్ష మాత్రమే విధించాను.

**ముఖ్య గమనిక:**

A. 'వన్ పాయింట్' గురించి మాట్లాడేటపుడు. 'వన్ పాయింటు'కు ఏ పేరు మనం కలుపకూడదు.

B. 'వన్ పాయింట్' కనెక్షను సృష్టిలోనికి వచ్చింది. దానిని ఎలాంటి పరిస్థితులలోనూ మార్చకూడదు.

C. 'వన్ పాయింట్' అంటే మాస్టరు MTA అని మీరు భావించకూడదు.

D. MTA మీ ఫిజికల్ మాస్టరుగారి మాస్టరు అని మీరు తెలుసుకోవాలి.

E. 'వన్ పాయింట్' తన లీలలు చూపడానికి MTAగా అవతరించారని మీరు భావించకూడదు.

F. ఆధ్యాత్మిక ఉన్నతి కోసం కొంతమంది సాధకులు కలిసి 'సొసైటీ'గా ఏర్పడినారు. దీనిలోని సభ్యులు ఫిజికల్ మాస్టరుగారికి ఉపయోగపడి, ఆయన డెవలప్‌మెంట్ కోసం పాటుపడేవారే. ఫిజికల్ మాస్టరు గారిని నడిపించేది MTA. ఈ విషయం మీరు గుర్తుంచుకోవాలి.

G. ప్రస్తుతానికి మీ ఫిజికల్ మాస్టరుగారినే మీరు మాస్టరుగా గౌరవించాలి. ఆయన ఎలా జన్మించారు, ఆయన తండ్రి ఎవరు, తల్లి ఎవరు, ఆయన ఎందుకు జన్మించారు. మొదలయిన విషయాలు చర్చించకూడదు.

ఈ సొసైటీలో మీ స్థాయి, మీ ఫిజికల్ మాస్టరుగారి స్థాయి, ఆయన మాస్టరు (అంటే MTA)గారి స్థాయి, వన్ పాయింట్ స్థాయి. ఈ వరుస ఎప్పుడూ



మార్చకూడదు. మీ సాధనను, అనుభవాన్ని ఆధారం చేసుకుని 'డైరెక్ట్ లైన్' అంటే అదీ, ఇదీ అని మీరుగా ఏ అభిప్రాయానికి రాకూడదు.

ఈ లైన్ గురించి పూర్తిగా తెలియకుండానూ, ఈ లైన్‌లో వాడే మాటల అర్థాలు ఉచ్చారణలు తెలియకుండానూ, కేవలం కొన్ని మాటలకు అర్థం తెలిసినంత మాత్రంచేత అనవసరమయిన వాదనకు దిగకూడదు. నేను చెప్పినదే తప్ప వాటికి వేరే అర్థం ఏమీలేదు.

ఇలాంటి నైజం మీకు ఉండడంచేతనే నేను ఇచ్చిన కోర్స్ నామాలకు సరయిన అర్థం మీకు తెలియడంలేదు. అలా తెలియడంలో జాప్యం కూడా జరుగుతుంది. ఈ లైన్‌లో నా అభిప్రాయానికి తావుంది. మీ అభిప్రాయంతో నాకు పనిలేదు. పై సూచనలు ప్రశాంతంగా చదివి, అర్థం చేసుకుని సాధన సమయంలో అవి పాటించండి. ఏమయినా తేడాలు కనిపిస్తే వాటిని వేరే నోట్ పుస్తకంలో రాసుకోవాలి. తర్వాత వీలు కుదిరినపుడు ఏకాంతంలో వాటిని గురించి అడగాలి. ఏకాంతంలో అడిగినపుడు సరయిన సమయంలో మాత్రమే సమాధానం ఇవ్వబడుతుంది.

మిగతా విషయాలలో అవసరం ఉంటేనే తప్ప సమాధానం ఇవ్వబడదు. మీకు వచ్చే అనుభూతులను గురించి వివరంగా సమాధానం చెప్పడం కేవలం మాటలలో సాధ్యమయే పనికాదు. మీరు వాటిని గురించి అనవసరంగా వాదించినా కూడా మీకు ఎలాంటి సమాధానమూ రాదు. ఈ అనవసరమయిన వాదన వలన మీ శరీరం వేడెక్కి, తొందరపాటు కలుగుతుంది.

కనుక సమాధానం రాలేదని ఎటువంటి పరిస్థితులలోనూ అసంతృప్తి చెందవద్దు. సమయం వస్తే మాస్టరుగారే తెలియచేస్తారని తెలుసుకుని సంతృప్తిగా ఉండండి. సాధనలో తెలిసే విషయాల అర్థం గురించి వాదించవద్దు. ప్రశాంతంగా గమనిస్తూ సాధన చేయండి. త్వరలోనే మీరు సత్ఫలితాలు పొందుతారు. మీకు నా ఆశీస్సులు.

**9-12-1912న ఆపివేసిన సాధన నామాన్ని ఈ రోజు ఇవ్వవచ్చును.**

**14-12-1912 సూచనలు:**

**26-12-1912**న ఇతరులను టెస్ట్ చేయడానికి CVV, VR, CR, VSPలకు నేను పవర్స్ ఇచ్చాను. అందుకు 15-12-1912న ప్రాక్టీస్ చేయడానికి కొన్ని సైట్‌లు పంపాను. వాళ్లను అవి ప్రాక్టీసు చేయమని చెప్పుము. ఇక్కడే ప్రాక్టీస్ చేసుకుంటున్నవారు, ఇతర మీడియముల మీద ఈ టెస్టులు జరపడం రేపటి నుండి మొదలుపెట్టాలి. ప్రతి ఒక్కరూ ఇంకొక మీడియము దేహంలో జరిగే ప్రాసెస్ సైట్ ద్వారా గమనించడానికి అనుమతించడమైనది.

**26-12-1912 మ. 3-00 సూచనలు:**

ఫ్రెండ్స్ సొసైటీ (FS) గురించి అందరికీ తెలియజేయడానికి ఒప్పుకున్నాను. కొన్ని కారణాలవలన దీనిని గురించి ఇతరులకు తెలియనివ్వలేదు. ఆ కారణాలు కూడా మీడియములకు చెప్పాలి. నియమ నిబంధనలు, సొసైటీ ఆశయాలు, కోర్స్‌లు వీటిని గురించి మీడియములకు చెప్పాలి.

**27-12-1912 సా. 4-00:**

ఈ రోజు సొసైటీ ఉపదేశాలు, సొసైటీ లక్ష్యం, M.T.A హామీ గురించి మీడియములందరికీ విస్తృతంగా చెప్పబడింది. ఇకమీదట సొసైటీని ఎన్నడూ మోసగించము, మాస్టరుగారు ఎప్పుడు పిలిచినా వస్తాము. అని మీడియముల నుండి ప్రమాణపత్రాలు తీసుకోవాలి. ఆ తరువాత మాత్రమే స్థూలదేహంలో మౌల్డింగ్ మొదలైనవి తెలిసేలా చేసే ప్రాక్టీసు వాళ్లకు ఇవ్వాలి. ఇందుకు నేను సమ్మతిస్తున్నాను.

**5-1-1913 ఆదివారం:** టి.సి.వి.బి. రోజు మార్చి రోజు నెలవారీ క్రొత్త నామాలు, ఇంకా మ. 12-00కు నామాక్షరాలు. TH, VSK రోజుకు రెండుసార్లు టి.సి.వి.బి రోజు మార్చి రోజు సింపుల్ సెవెన్ యియర్సు నెలవారీ నామాలు మొదటి నుండి 12-00కు నామాక్షరాలు.

మిగతా . . . . . మా రాబోవు సంచికలో



# Volum III
# Letter NO 25

**11`15 P.M.** కుంభకోణము **1-7-1910**

**1/188/1:** థాట్‌పవర్ సహాయముతో సంకల్పశక్తిని ఉన్నతపరచి, వన్ పవర్ యొక్క భావములను ఈ విషయమై గ్రహించి వన్ పవర్‌ను కలియుట వలన వన్ నుండి శబ్ద తరంగములను ప్రసారము చేయు సమయము వచ్చును. అది ఉచ్చరించగల స్థితికి తగిన ప్రకంపనల ద్వారా ఒక మాటను ఒక వాక్యమును కూర్చి ఒక భావమును పంపడము జరుగును. (ఇన్నర్ వాయిస్ భావగర్భితమై వినుట). ఒక తెలియబడని ఉచ్ఛ్వాస నిశ్వాసలద్వారా ఈవిధానము జరుగును. అలాంటి సలహాలు పంపుట, వాటిని నమోదు చేయుట, సందర్భసహితముగ గుర్తుంచుకొనుటకు వీలుగా, వీటిని ప్రకటించు లాగున వీటికి అవసరస్థానమును కల్పించుట జరుగును.

మీకు సమాచారము కొరకు సూచన చేయుచున్నాను. ఆ శక్తి ప్రకంపనలను ఇస్తుంది. దాని ద్వారా వన్ పవర్ ఫలితములను ఇవ్వగలదు. ఆ వన్ మీ సంకల్పమునకు కారణము. అది మీ సొంత సంస్కార భావములను తాకిన, ఆ సంకల్పమును పరిశీలించిన అవి మీకు ఫలితములను ఇవ్వగల సలహాలను అందించగలదు. అవి ఇంద్రియ గ్రాహ్యము కాగలవు. అవి ఉపయోగకరమైనవిగా పని చేసి కార్యరూపము దాల్చి వాటి వలన సంకల్పశక్తిని అభ్యాసపరచవచ్చును. దీనివలన మీ అంతట మీరు ఆ నిర్మాణ సూత్రముల భావములతో ఏకీభవించుట డెల్యూడింగ్ వన్ సహాయముతో జరుగును. మీ అంతట మీరు కోరుకొని oneను చేరవలయుననే సలహాతో సాధన చేయవలసినది. one అనేటటువంటిది సందేహాస్పదమైనటువంటి ఏకవచన అద్వితీయ, ఒకే ఒక రీతిగల ప్రధాన సూత్రము అయి, ఏక కేంద్రిక విడదీయరాని ఏకాంక విధానము కలిగి, నిర్జన ఏకాంతవాసి అయి, విమర్శకు అందనిది అయి, గాలియంత్రము ద్వారా ద్రవ్యరాశిని చిరునామాదారుకు లేక సంబోధితునకు క్షేమముగా, భద్రముగా, సురక్షితముగా అందజేయును. మీరు

వాటిని గ్రహించి వాటిలోని నిక్షిప్త సూచికలను చదివి అర్థము చేసుకొని జాగ్రత్తగా అనుసరించి తృప్తిని పొందుట గుర్తు పెట్టుకొనగలరు. ఆ విషయములకు సంబంధించిన ఫలితములను పొంది, మీకు మీరు ఆ సూత్రములను అధ్యయనము చేసి అత్యున్నత సంకల్పశక్తిని దానివలన వచ్చు ఫలితములను >eT +# á\ sÁ MTsÁy { ĭ u²<ŏÔá± one సహాయముతో అనుసరించి సంకల్పశక్తి ఉన్నతిని చవిచూడగలరు. ఈ క్రింద సంతకముదారు ఆజ్ఞలకు అనుసరించి మీకు ఇవ్వబడిన సమస్యలకు ప్రతిస్పందనలకు ప్రత్యుత్తరములను ఇచ్చి ఆ విషయములను నిర్మాణ సూత్రకారణములను ప్రకటనచేసి అనుసరించి ఆ అంతుబట్టని భావములను గ్రహించి, ఆ విషయస్థాయికి చేరవచ్చును. దానిని మీరు చేరుట అనే సందర్భమున ఆ శక్తి ఒక కాబోవు బంట్రోతు. అదే సవినయముగా మన దృష్టిని తనలోని నిక్షిప్త విషయములవైపు మళ్లించును. ఆ విషయములద్వారా తెలుకున్న వాటి వలన సంకల్పశక్తి అభివృద్ధి చెంది one ను స్పర్శించగలము. దానినిబట్టి ఆ శక్తి సమాచారములకు బుద్ధికి అందునట్లుగా అందించగలదు.

ఆ భావములు ఏర్పాటు చేయు నిర్మాణ సూత్రములు, బుద్ధిద్వారా గ్రహించినవి అన్నీ వాటిని విడవరాదు. పవర్‌వన్ నుండి వచ్చిన సమాచారము will power సంకల్పశక్తి నుండి వచ్చుచున్న తెలియని భావనాశక్తి (thought power) అనగా deluding నుండి వచ్చిన సమాచారము సమానమైనవి. నా సూచనలమేరకు మీరు ఇప్పుడు విధేయతతో ఆ తెలియని oneను అనుసరించి అది ఏమిటో తెలుసుకొనవలసినది. ఎందుకంటే అది అలాంటి (తెలివిని) అనుభూతిని ఆవిధముగా చేయమని ఇచ్చుచున్నది. ఒక వాస్తవమైన ఆలోచన సంస్కారములు అభివృద్ధి చేయుట, జ్ఞానము పెరుగునట్లు చేయుట మనోభావమునుండి కలుగుచున్నది. ఆ భావములు దయతో ఆవిధముగా ఫలితములను ఫలింపచేయగలవు. మీరు కర్తవ్యమునకు కట్టుబడి ఉన్నవారగుటచేత మీ సొంత అంతరాత్మకు మార్గదర్శకముగా ఉండి, అక్కడ ఎవ్వరు పని చేసినప్పటికీ అవే ఆలోచనలతో అది ఏర్పడును.



**pupil S.S 11-45 M**

## M.T.A. Letters
## Volum III
## Letter NO 26

**9`15 P.M.** కుంభకోణము

**2-7-1910**

**1/193/1:** సృష్టితోపాటు అల్పజ్ఞానముతో కూడిన భావములు కూడా అందివుచ్చుకొని సంకల్పశక్తిని ఉద్ధరించుకొనుచూ వృద్ధి పొందుచూ వ్యాఖ్యానము (చెప్పబడినది) చేసేవాడు నవరించిన విధముగా నివాస ఆవరణ నిర్మాణం జరుగువిధముగా ఏర్పాటు చేసిన సంస్కార జ్ఞాపకపత్ర నివేదిక (Memorandum జాతక చక్రం) మరియు జ్ఞానములను తెలియబడకుండా నిక్షిప్తపరచి, (thought & knowledge) భావచింతన, ఎరుక (ప్రజ్ఞ, జ్ఞానము)లను ఉపయోగపెట్టుకొను విధముగా ఇచ్చి, బుద్ధిని సంస్కరించుకొనుతనము, ఆవరణ హద్దులలో వరుస పూతలు (lining)గా క్రమవిధముగా నిర్మాణ సూత్రములను ఏర్పరచి, వాటిద్వారా ఆ భావములను ఒక దాని తరువాత ఒకటిగ నమోదు చేసుకొను వాటిని ఉపయోగపెట్టుకొనేలా ఏర్పరచి, వాటిని ఎప్పటికప్పుడు అభ్యాసముగా శిక్షణ చేయుచూ ఒక మంచి శిక్షణ పొందినవాడు ఉపదేశించినట్లుగా ఇవన్నియు అవసరమైనప్పుడు తెరవబడునట్లుగా ,అవసరము లేనప్పుడు మూసి ఉంచునట్లుగా కవాటమును ఏర్పరచి, ఈ కవాటము అందరి పక్షమున పనిచేయునట్లుగా (మూయుట తెరచుట), మరియు ప్రభుత్వ నియంత్రణ ద్వారా పనిచేయునట్లుగా సంకల్పశక్తిని పెంచు జ్ఞాన సంబంధ విషయపరంగా పనిచేయునట్లుగా, ఎవరి నుండి అయితే ఈ సంకల్పశక్తి, భావనా సామర్థ్యము రెండూ కలిసి పని చేయుచున్నవో వాటికి అనుగుణంగా, జ్ఞాన విధానపరముగా

సంకల్పశక్తిని బలోపేతము చేయబడిన సంకల్పము ఒక భాగము, (thought) భావము ఇంకొక భాగము కలిసి పితృదేవతల లైంగిక (sexual) రక్త వర్గముతో (DNA) జతపడి వారి ఆస్థిగా సంక్రమింపబడిన జ్ఞానముతో వారి మనుమలుగా, సాధకుల కుమారులుగా జన్మించి వారి భవిష్యత్ జన్మను, బాధలు లేని ఉపశమనముగలవారిగా జన్మించి deluding one ను జయించగలరు.

**1/194/2:** ఈవిధముగా అనుసంధానమైన భాగములు సంకల్ప (Will)ము వల్లనే జరుగుట సంకల్పశక్తి పనియే. దీనికి సంకల్పశక్తియే కారణము. అదియే భావములను వాటి అంతరార్థములను క్రమముగా గ్రహించునట్లు చేయును. నేను మొగ్గి ఉన్న, లేక అభిరుచి కలిగి ఉన్న ప్లేన్‌కు మీరు చేరుటకు అనుమతి నొసంగి, నేను మీకు అప్పచెప్పిన వరుసక్రమ విధానము, మీ దశను ముందుకు నడిపించి (deluding one) ఎత్తుకు చేర్చును. మీరు అనుసరించు ఆధ్యాత్మిక సాధన, మొదటి మెట్టువద్ద చేయు సాధన (స్థూలముగా చేయు సాధన)ను ముందుకు సాగనిచ్చుట, మీరు మొదలుపెట్టు విధానము, ఈ అవకాశమును వదలకుండునట్లుగా మీరు నిశ్చయించుకొనవలయును.

ఈ భావములు మీ సంస్కారమును, జ్ఞానమును, అభివృద్ధిని ఇచ్చి భావము (thought) ఆలోచన అంటే ఏమిటో తెలియజేస్తుంది. మీరు అనుకరణ, అనుసరించుట వలన ఆ భావము ఎక్కడ ఉద్భవించుచున్నది దాని విషయము ఏమిటి అనే విషయములు అర్థము కావు. గమనించుటకు సాక్ష్యములతో నిదర్శనము కొరకు ఒక విషయమును ఎన్నుకొని, అది అదేనని నిరూపించినట్లుగా, ఈ నిర్మాణ సూత్రముల గుర్తింపు, వాటి వాడుక గురించి, ప్రస్తుతము నడచుచున్న భావములను అంతర్ దృష్టితో వీక్షించి వాటిని శాస్త్రీయముగా విశ్లేషించి వాటి విషయము గ్రహించు నిమిత్తం, సంకల్పశక్తితో ఊహించి జ్ఞానమును పొందవలయును. ఆ భావములు అవగాహన చేసుకొనుట వాటి ఉద్దేశ్యములను గ్రహించుట, వాటి క్రమమును తెలుసుకొనుట అది ఏవిధముగా సాధన జ్ఞానమును అణచివేయునో తెలుసుకొనవచ్చును. ఈ ప్రాసెస్‌లో మీరు ఎక్కడ కూర్చున్నది, ఎందు నిమిత్తం కూర్చున్నది ఆలోచించి



మీరు ఆ ఉద్దేశ్యములను పొందవచ్చును. దానినుండి ప్రధానంగా నిర్ధారణచేసి కల్పన చేసి, ఉత్పత్తిచేసి ప్రకటించుట, ఆ ప్రకటించినది దానికి ప్రతిరూపముగా గుర్తించుట, ఆ ప్రతిరూపము ఉత్పత్తి చేసిన దాని భావ సావధానతను ఎరుకలేని స్థితిలో గమనించి (లేక) సూచించి (లేక) మానవులు దర్శించలేని యాస్ట్రల్ ఫీల్డ్‌లో దర్శించిన (స్థూల దృష్టి ఆవల దాచిపెట్టబడిన యాస్ట్రల్ ఫీల్డ్‌లోని విషయమును) స్థూల శరీరము యొక్క ప్రతి రూపమును భావములను యాస్ట్రల్ వైపు మరల్చుట వలన దర్శించుట ఆ స్థాయిలో నిర్మింపబడిన నిర్మాణ సూత్రముల శక్తి సామర్థ్యములు, భావనాశక్తి, మిమ్ములను తృప్తి పరచునట్టి నగముతో ఆ స్థాయిని నిండి ఉన్నవి. మీరు వాటి ద్వారా పైకి పోవు ప్రయత్నములో నుండి ఇతరులను లాగుకొను స్థాయిలో ఉందురు. నేను బహిరంగపెట్టుచున్నాను. మీరు సూచించిన ప్లేన్ మీరు గర్వముగా మీ సంకల్పశక్తి జ్ఞానశక్తిని ఇచ్చి మీ సావధానత అసలయిన దాని సంకల్పముగా, గుర్తించి ధ్యానించువానిగాను, లేక deluding one యొక్క సమాచారమును తీసుకొని పోయేవానిగాను గుర్తించునట్లుగా సలహా ఇచ్చుచున్నాను. ఆవిధంగా మీరు ఒక భావమును పొంది దాని ద్వారా దానికి స్వాతంత్ర్యమును ఇచ్చి దాని ఇష్టమొచ్చినట్లుగా సంకల్ప ప్రభావముతో భావములను పొందునట్లుగాను, ప్రక్కలనుండి అందిపుచ్చుకొను భావములను తొలగించి సాధనలోని విషయములను నిర్ధారణ చేసుకొనవచ్చును. అంతర్ జ్ఞానముతో ఆ భావము పూర్తి అయినదనియు, ఇంకొక భావమునకు మారుటకు ఈవిధముగా నిశ్చయభావములను పునరుద్ధరణ చేయుచూ తరువాతి దానికి వెళ్లవలయును.

pupil S.S M

10-00 P.M 2-7-1910

మిగతా .... మారాబోవు సంచికలో

# ఈక్వీ నాక్స్ డే కాన్ఫరెన్స్

మార్చ్ 20న అమావాస్య-సూర్యగ్రహణము అగుట, ఆతరువాత మార్చ్ 21-ఈక్వీనాక్స్ డే కాన్ఫరెన్స్ అగుట వలన పిడుగురాళ్ళ యోగాస్కూల్ నందు ఈసారా ఈక్వీనాక్స్‌డే కాన్ఫరెన్స్‌గా రెండు రోజులు జరుపుకొనుట జరిగింది. మార్చ్ 20 అమావాస్య-గ్రహణము కోర్సులు చేసుకొనినాము. ఈక్వీనాక్స్ డే రోజున ఒలిడియర్ రెగ్యులేషన్స్ వాటి ప్రాముఖ్యత-అవి ఈక్వీనాక్స్ డే రోజు చేయుటకు గల సంబంధము చెప్పుకొనుట జరిగినది.

ఒలిడియర్ రెగ్యులేషన్స్ నామముల వివరము క్లుప్తముగ చెప్పుకొనుచూ వాటిని ప్రాక్టీస్ చేయుట జరిగినది. రాత్రికి పగలుకు గల సంబంధము-రాత్రి సమయములో మనము విశ్రాంతి తీసుకొనుచూ మరుసటి పగలుకు కావలసిన పుష్టిని మన హయ్యర్ నుండి గ్రహించుటకు, విశ్వములోని మన రూపమును దాని అంతరముగ ఉన్న హయ్యర్ లెవెల్స్ నడిపించుటకు గల సంబంధమును తెలియ చెప్పుకొని ఒలిడియర్ రెగ్యులేషన్స్ చేయుట జరిగినది.

మార్చ్ 21- సంవత్సరాది అగుట వలన పొరుగూరి సాధకులు ఎక్కువమంది రాలేక పోయినారు. 20 మంది మాత్రమే పొరుగూరి సాధకులు ఆ రోజు కోర్సులలో కూర్చొనినారు. మొత్తము 65 మందితో మాత్రమే కాన్ఫరెన్స్ జరిగినది.

ఇట్లు
జె.నారాయణమూర్తి.



# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

టి.యస్.శాస్త్రి
హైదరాబాద్

## దివ్యదర్శనం

శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారు నాకు మొదటిసారిగ పిడుగురాళ్ళలో కలిసినారు. వారిగురించి తెలిసినది చాల తక్కువే. వారు నరసరావుపేటలో ఉంటారని అక్కడ సెంటర్ నడుపుతున్నారని తెలిసింది. ఒకసారి 1995లో నరసరావుపేట పెండ్లికి వెళ్ళి సాయంత్రం వారింటికి ప్రార్ధనకు వెళ్ళటం జరిగింది. అప్పటికే వారి ప్రార్ధన అయిపోయింది. నన్ను చేసుకోమన్నారు. నేను ప్రార్ధనలో ఉన్నప్పుడు నన్ను గమనిస్తూ ఉన్నారు. నాకు చేతులు లేవడం, ప్రార్ధన అవడం జరిగింది. వారు అక్కడే ఉన్నారు. అక్కడ ఉన్న ఫొటోలవంక చూపిస్తూ చూచావా అక్కడ ఉన్నది అన్నారు. నేను చూస్తూ ఉన్నాను. వారు ఇలా అన్నారు. ఒకటి రెండయినది మరల ఒకటి కావాలి. అది "మన యోగ లక్ష్యం".

నీలో వర్కింగ్ బాగా జరుగుచున్నది, రోజూ శ్రద్ధగా చేసుకో అన్నారు. ఆతరువాత నాగురించి అడిగారు. అన్నీ విని బాగుంది వీలయినప్పుడు వస్తూ ఉండు అన్నారు.

రెండవరోజు ఉదయం ప్రార్ధనకు వెళ్ళాను. ప్రార్ధన తరువాత ఇద్దరం కలిసి "అడితీ"(వారిది కలప వ్యాపారం) వారి వ్యాపార స్థలం కు వెళ్ళాము. వెళుతూ ఇలా అన్నారు. చూడు ఇవాళ మనదగ్గరకు ముగ్గురు వస్తారు. ఆతరువాత మనం మాట్లాడుకోవచ్చు అన్నారు. అడితీకి వెళ్ళాము. వారు అన్నట్లే అరగంట వ్యవధిలో ఆ ముగ్గురూ

వచ్చారు. ఒకరు చర్చ్ ఫాదర్. వారు రావటంతోటి "జీసెస్" జీసెస్ ఏమి చెప్పారు అని జె.కె.యం. గారు అడిగారు. ఆ ఫాదర్ "అందరినీ ప్రేమించమని అడిగారు" అని చెప్పారు, అని అన్నారు. వారు కావలసినవి తీసుకొని వెళ్ళారు.

ఆతరువాత ఒక పూజారి వచ్చాడు. వారినికూడా అదే ప్రశ్న వేశారు. "అందరిలో ఉన్నది ఒక్కటే" ఇదే వేదవాక్కు, అని చెప్పి వారికి కావసిన సిమెంట్ తీసుకొని వెళ్ళారు.

ఆతరువాత ఒక ముస్లిమ్ వచ్చాడు. మళ్ళా అదే ప్రశ్న. "అల్లా ఏక్ హై" అని వారికి కావలసినవి తీసుకొని వెళ్ళారు.

ఇక ఎవ్వరూ రారు మనం మాట్లాడుకోవచ్చు అని చెప్పటం మొదలు పెట్టారు - నేను వింటున్నాను. వారిని ప్రశ్నించే సత్తా నాదగ్గర ఏమి ఉన్నది! వారు ఉపనిషత్ లోని విషయాలు, మధ్యలో భగవద్గీత లోని విషయాలు ప్రస్తావిస్తూ అనర్గళంగా చెబుతున్నారు. నేను వింటున్నాను. మధ్యలో యోగ సమన్వయం చేస్తున్నారు. మధ్య మధ్య యం.బి.యస్. గారి మాటలు వారిని కలవర పరచిన విషయం చెప్పారు.

ఒరే కృష్ణ శాంతిభవనం సెంటర్ - గేటు సెంటరు తప్పిందిరా అన్నారుట. దానికేముంది గేటు మారుస్తే సరిపోదా అన్నారట-వీరు. నువ్వన్నట్లు "గేటే మారుద్దాము"అని అన్నారట యం.బి.యస్ గారు. అది అప్పుడు అర్ధం కాలేదు. ఆ తరువాత కొద్ది రోజులకే యం.బి.యస్. గారు దేహం విడిచినట్లు ఆ విషయం తలచుకుని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నారు. అది చూచి వారికి యం.బి.యస్ గారిపై గల ప్రేమ వ్యక్తమై నాకు కళ్ళు చెమర్చాయి. అది వారి ఆర్ద్రతా హృదయం. వారికి గురువుపైగల భక్తికి ప్రేమకు నిదర్శనం.

మరల కొంచెంసేపు ఆగి మొదలు పెట్టారు, చూచావుకదా వచ్చిన ముగ్గురు మూడు మతాలవారు ఒకే సమాధానం చెప్పారు.



కనుక బ్రహ్మము ఒక్కటి అని మాస్టరుగారి యోగ సమన్వయము చేస్తూ దాదాపు ఒంటిగంట వరకు మా సంభాషణ సాగింది.

ఇద్దరం భోజనాలకు వెళ్ళాము. ఆ తరువాత ఎన్నోసార్లు కలిసాము. కలిసినప్పుడల్లా ఏదో ఒక విషయం చెపుతుండేవారు. అడగకుండగనే ఎన్నో యోగవిషయాలు వారి నుండి నాకు అందుతుండేవి. అది నా అదృష్టంగా భావించేవాడిని. వారు హైదరాబాద్లో ఉన్నప్పుడుకూడా తరచూ వారివద్దకు వెళ్ళేవాడిని. వెళ్ళిన ప్రతిసారి ఒక కొత్త విషయము ముచ్చటించేవారు.

ఒకసారి మా అమెరికా యోగమిత్రునితో వారి వద్దకు ప్రార్ధనకు వెళ్ళాను. అతనిని జె.కె.యం. గారికి పరిచయం చేసాను. ప్రార్ధనకు కూర్చొనినాము. నాతో వచ్చిన మిత్రుడు ప్రార్ధనలో కూర్చొనినంతసేపు చాల బాధపడుచున్నాడు. అటు ఇటు కదులుతూ మెలికలు తిరుగుతున్నాడు. జె.కె.యం.గారు గమనించారు. వారిని రోజూ ప్రార్ధన చేసుకుంటున్నారా? అని అడిగారు. దానికి వారు సమాధానంగా "లేదండి మాకు అమెరికాలో సమయం కుదరడం కష్టం, అందుచేత ఆరోగ్యం బాగాలేనప్పుడు నమస్కారం చేసుకుంటాను, మాగురువుగారికి ఫోన్ చేసి ప్రార్ధన చేయమని కోరుకుంటాను" అని సమాధానం చెప్పారు. జె.కె.యం. గారు నవ్వి రోజూ ప్రార్ధన చేసుకుంటే మీగురువుగారికి శ్రమ ఉండదు. మీకు ప్రార్ధనలో వచ్చే శక్తి భరించే శక్తి వస్తుందికదా! అని సలహా ఇచ్చారు.

ఒకసారి యం.యన్. గారి జన్మదిన సమావేశాలు శ్రీనగర్ కాలనీలో యం.యన్. గారి మనుమడు కమలాకర్ గారి ఇంట జరుగుతుంటే జె.కె.యం.గారిని నేను తీసుకెళ్ళాను. అక్కడకు శ్రీడి.వి.హెచ్.గారు, శ్రీకంభంపాటి పార్వతీకుమార్ గారు కూడా వచ్చారు. జె.కె.యం.గారిని ముందుకు వెళ్ళమని అంటే వద్దు అని వెనుకనే చాప

మీదనే కూర్చొనినారు. ఆసమయంలో శ్రీపార్వతీకుమార్ గారు విశిష్టయోగుల గురించి ప్రవచనం చేస్తున్నారు. 6గం॥దాటింది. జె.కె.యం.గారు ప్రార్ధన చేసుకుంటున్నారు. ప్రవచనం **6-10** గం॥లకు అయిపోయింది. అంతా ప్రార్ధన చేసుకున్నాము. ప్రార్ధన అనంతరం శ్రీపార్వతీకుమార్‌గారితో మీరు ఎప్పుడైనా మీరు చెప్పే విశిష్టయోగులను చూచారా? అని అడిగాను. వారు చూడలేదని చెప్పారు. ఐతే చూపిస్తా చూస్తారా? అని సమావేశంలో వెనుక ఉన్న జె.కె.యం.గారి వద్దకు తీసుకొని వెళ్ళాను. జె.కె.యం.గారిని చూచి శ్రీపార్వతీకుమార్‌గారు పాదనమస్కారం చేశారు. అప్పుడు జె.కె.యం.గారు ఎంతో అయిష్టంగా పొరపాటు జరిగినట్లుగా "ఏమిటీ పిచ్చిపని" అని అంటూ బాధపడ్డారు. అప్పుడు నాకు తెలిసింది వారికి నమస్కారాలు అంటే ఇష్టముండదు అని. ఆ తరువాత వారు ముగ్గురూ చాల విషయాలు మాట్లాడుకున్నారు. భోజనం చేయమంటే వద్దు మా ఆవిడను వదలి తిన నన్నారు. వారికి భార్య మీద ఉన్న ప్రేమ ఎంతో నాకు అర్ధమయింది. తిరిగి వారిని కారులో వారి ఇంటికి తీసుకు వెళ్ళుతున్నప్పుడు ఏమయ్యా శాస్త్రి మీకు **6**గం॥ల ప్రార్ధన అంటే ఎందుకంత అశ్రద్ధ. ప్రార్ధన సమయంలో ఏమిటా ఉపన్యాసం, అని అన్నారు. అప్పుడు తెలిసింది వారు ఎంతటి సమయపాలకులో. ఇలాంటి సంఘటనలు ఎన్నో. ప్రతి మాటలో ఒక సూచన, ప్రతి కదలికలో ఒక ఆదర్శం. ఆదిలక్ష్మమ్మగారు పోయినప్పుడు కూడా ఆ బాధలో కూడా గురువుగారి విషయాలే మాట్లాడు తుంటే వారికి యోగము, గురువుగారి యెడల శ్రద్ధ అర్ధంఅవుతుంది. నేను నా **60**వ పుట్టినరోజుకు వారిని పిలిచాను వస్తానన్నారు., కానీ తీసుకువచ్చేవారు ఎవరూ లేరని ఎంత బాధపడ్డారో నాకు రెండవ రోజు వారివద్దకు వెళ్ళినప్పుడు వారు చెబుతుంటే వారికి యోగమిత్రులంటే ఎంత ప్రేమో అర్ధమవుతుంది.



వారిని చూడకుండా ఉంటే ఏదో ఇదిగా ఉండి వారిగురించి అడుగుదామని శ్రీహరిప్రసాద్ గారికి ఫోన్ చేశాను. గురువుగారికి బాగాలేకుంటే ఆస్పత్రిలో చేర్పించారు కుకట్‌పల్లిలో అని చెప్పగానే నేను ఆస్పత్రికి వెళ్ళాను. అప్పటికే కోమాలోకి వెళ్ళారు, ఐ.సి.యు. లో ఉంచారు. అక్కడ వాళ్ళ అమ్మాయి వాండ్లు ఉన్నారు. వారు అన్నం తినిపిస్తాము నాన్న దగ్గర నన్ను ఉండమన్నారు. నా అదృష్టం అనుకున్నాను. ఐ.సి.యు. లోనికి వెళ్ళి కూర్చున్నాను. జె.కె.యం.గారు వెండి కొండలాగా మెరిసిపోవుచున్నారు. అక్కడ జె.కె.యం.గారు నాకు కనిపించలేదు. ఒక దివ్య స్వరూపము వెలుగులు చిమ్ముతూ కనిపించింది. ప్రతి శ్వాసలో సి.వి.వి. శబ్దం వినిపిస్తూ చెవులు దిమ్మెక్కుతున్నాయి. కనులు మూత పడ్డాయి. అలా ఎంతసేపు ఉన్నానో తెలియదు. అది దివ్య స్వరూప దర్శనం. ఆహా ఎంత అదృష్టవంతుడిని, ఏనాటి భాగ్యం ఇది, నాకూ వీరికి ఉన్న బంధమేజన్మది. వారి దివ్య స్వరూప దర్శనం అది వారి నిజ స్వరూపము, వారి శిష్యులకు ఎందరికి కలిగిందో ఈ దర్శనం. అంతా మాస్టరు దయ.

మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్.

మిగతా . . . . . . మారాబోవు సంచికలో

## అద్భుతము (Feater)
### జరుగుటకు
### సంకల్పము బలమా? మంత్రము బలమా?
### అదృష్టము బలమా? యాదృశ్చికమా?

ఒక విషయము విశేషముగ జరుగుట అద్భుతము. ఒక విషయము దానిదోవన అది ప్రవృత్తి, ప్రకృతిస్వభావ సిద్ధముగ జరుగుట సహజము. అనగా ఒక విషయము జరుగుటకు అవసరమైన సహజసిద్ద ఒనరులు, క్రమానుగత విధానము ఆవిధానములోనే ఉండును. ఆవిషయము జరుగు శరీరము లేక ఆవరణలోగల స్వస్థతచేకూర్చు ప్రాణప్రవాహమును గ్రహించు విధానముపైన ఆధారపడి ఉండును. హీలింగ్, హౌలింగ్ ఫోర్సులు స్వస్థత, శాంతి నిచ్చును. ఇవి రెండు విధములు.

1. ఆ స్వస్థత చేకూర్చు ప్రాణ ప్రవాహము తననుండి(తన హయ్యర్ నుండి) విషయము జరుగవలసిన స్థాయికి దిగివచ్చుటను బట్టి ఉండును.

2. ఇతరులనుండి ప్రాణమును తను గ్రహించి దానిని విషయముపై కేంద్రీకరించుటపై ఉండును.

మొదటి విధానములో రెండు రకములు. 1. ఆ విషయము తనంతట అది జరుగుట. 2. తన సంకల్ప తీవ్రతతో జరుగుట.

సంకల్ప తీవ్రతతో జరుగునప్పుడు - ఆ విషయము సహజముగ జరుగవలసిన కాలములో జరుగక వేగముగ జరుగుట అద్భుతము.

తలనొప్పి వచ్చింది. దానంతట అది కొద్దిసేపటికి తగ్గుతుంది. లేక మంచినిద్రలో తగ్గుతుంది. నిద్ర సమయములో ప్రాణము మన హయ్యర్‌నుండి స్థూలము వరకు వచ్చి స్టోర్ అగును. ఆ స్టోర్ అయిన దానినుండి కొంత ఈ అస్వస్థతపై పని చేయుట వలన తలనొప్పి తగ్గును.



అట్లు గాక నాకు తననొప్పి తగ్గాలి అనే తీవ్ర ఆకాంక్షతో కాసేపు కండ్లు మూసుకొని కూర్చొనుట వలన తగ్గుట - ఇది అద్భుత ప్రక్రియ.

ఇంకొకరికి చెప్పి వారి సహాయము అర్థిఇంచిన - వారు తగ్గుటకొరకు సంకల్పించుట వలన తగ్గుట - అద్భుతము. ఇక్కడ ఇతరుల సంకల్పము మనలోని సహజసిద్ధ స్వస్థత విధానమునకు ప్రేరణ కలిగించి మనలోని స్వస్థత విధానము వేగవంతముగ పనిచేయునట్లు చేయును.

పని చేయువలసినది మనలోని ప్రాణశక్తి - దాని స్వస్థత విధానము మాత్రమే.

ప్రతివానికి **will-power** (సంకల్ప శక్తి) **thought power** (ఆలోచనాశక్తి) ఉద్దేశ్యబలము, భావనా సామర్ధ్యము, విశ్లేషణ విధాన శక్తి ఉంటవి. వీటిని జ్ఞానము ద్వారా, ధన్వనుకరణ ద్వారా నిరంతర ఆచరణ ద్వారా కేంద్రీకరించుట వలన ఏవిషయమైనా అద్భుతముగ క్రియారూవమునకు రాగలదు. ఆ విషయమునకుగల సాధారణవేగమును వేగవంతముచేస్తే కాలానుగుణ్యతను అధిగమించి అద్భుతము జరుగునట్లు చేయవచ్చును. ఈవిధముగ విషయములను అద్భుతములుగా మార్చవచ్చును.

ఒక విషయమును అద్భుతముగ మార్చు విధానము మనకు చేతగాకపోయిన, ఉన్నత వ్యక్తుల సహాయము తీసుకొనవచ్చును. అద్భుతములు జరుగుట గురించి ఆశ్చర్యపడవలసినపనిలేదు. వాటి సహజ క్రమవిధానమునకు అధిక ప్రేరణను ఇచ్చి ఆపని జరుగునట్లు చేయుచున్నాము - అంతే!

మనము మనకుగల సమస్యను ఉన్నతవ్యక్తికి ఆసమస్యతీరుటకు చెప్పుకుంటాము. ఆసమస్య తీరుతుంది. సమస్య చిన్నది అయిన

వెంటనే తీరుతుంది. పెద్దదయితే కొంత సమయము తీసుకొని తీరుతుంది. - ఎందువల్ల? ఈ తీరు విధానములో ఏమి జరుగుతుంది? ఆసమస్య మనదే అయినను, ఆ ఉన్నత వ్యక్తి తనదిగాభావించి దానిపై తన భావనా (thought power) శక్తిని ఉంచి సమస్యను విశ్లేషణా సామర్థ్యముతో అనేక చిన్న చిన్న సమస్యలుగా విభజించి వాటిపై తనలోని స్వస్థత చేకూర్చు ప్రాణమును ప్రసరింపచేయుట వలన ఆ స్వస్థత విధానములు సమస్య అనేవిషయములోనికి చేరి పరిష్కరింపచేయును.

ఒక సమస్య తీరుట - అద్భుతమే. ఒక **feater**

ఒక సమస్య తీరుట - అద్భుతము జరుగుట - అనేదానికి ప్రతివానిలోగల **will-power** సంకల్పశక్తి **thought power** భావనా లేక విశ్లేషణ శక్తి సరిపోవును.

పైన పేర్కొన్న "విల్", "థాట్" పవర్‌లే కాకుండా సమస్య విశ్లేషణను సమర్థించు అక్షరవాక్యములను ఒక మంత్రముగా చేసి నిరంతరము భావన చేసిన, ధారణచేసిన, ఆ మంత్రాక్షరములలోగల శబ్ద ప్రకంపనలు సమస్యపై దాడిచేసి సమస్యను పరిష్కరింపజేసి ఒక అద్భుతముగా నిలబెట్టును.

అనగా ఒక అద్భుతము జరుగుటకు పనిచేయునవి

**1. will-power** - సంకల్పశక్తి

1. స్వసంకల్పము - **Individual picture's inner speed wonders**

2. ఒక గొప్పవ్యక్తి సంకల్పముతో సాధకుని సంకల్పమునకు ఉత్తేజమును కలుగజేయుట.

**2. thought power** - భావనా సామర్థ్యము

1. స్వయముగా సమస్యను విశ్లేషించుట

2. అట్లుచేతగాకపోయిన సమర్థుల సహాయము తీసుకొనుట.

**3.** భావమునకు సరిపడు మంత్రమును ఎన్నుకొనుట

**4** మంత్రమును **1. will-power 2. thought power** లతో అనుసంధానపరచి ప్రాసెస్ చేయుట.

**5.** స్వస్థత చేకూర్చు ప్రాణశక్తి ప్రవహించు ఆవరణలో సమస్యను ఉంచుట కూడా ఉపకరించును. అనగా ఉన్నత వ్యక్తి సమస్యను వ్యవహరించుట. సమస్య తీరుటకు అతని సంకల్పమును జోడించుట.

**6.** సమస్యను భరిస్తున్న వ్యక్తిలోని పూర్వజన్మల స్పిరిట్యువల్ పవర్ ఇప్పుడు ఉపయోగపడుట. తన అంతర్గత డెవెలప్‌మెంట్ ఇప్పుడు ఉపయోగపడుట జరుగును. దానిని అదృష్టము - అద్భుతములను చేయుట అంటాము.

**7.** పైన పేర్కొన్న పలువిధములు మనకు తెలియకుండగ సమస్య అద్భుతముగ పరిష్కరింపబడిన దానిని మనము యాదృశ్చికముగ జరిగినదని భావించెదము. మనకు తెలియకుండగనే మన సమస్య ఒక ఉన్నత వ్యక్తి దృష్టికి వెళ్ళి వారు వారిభావమును సమస్యపై కేంద్రీకరించిన - అద్భుతము జరుగును. అప్పుడు మనము అది దానంతట అది వేగమును పుంజుకొని పరిష్కరింపబడినదని భావించెదము.

మిగతా . . . . . . . . మారాబోవు సంచికలో

# గ్రంధ పరిచయము

"మహాపురుష మాష్టరు యం.యన్." అను గ్రంధ పరిచయం గతసంచిక తరువాయి. . . . . .

ఇంతకుముందు స్వాములవారెందరో ఇచ్చుపదేశములను గమనించిన యమ్.యన్.గారు ఇప్పుడు మాష్టరుగారిచ్చిన ఇనీసియేషన్ కు సంభంధమేమి లేదు అనుకొన్నారు. మరుసటిరోజు నరసింహానికి టెస్టు తీయడానికి రాధాకృష్ణ పిళ్ళై, మహదేవయ్యర్ ఇరువురు, నరసింహాన్ని దగ్గరకూర్చోపెట్టుకొని కళ్ళుమూసుకొని తమ గురుదేవులకు నమస్కరించి తానుచెప్పేవరకు కదలకుండా ఉండమని చెప్పారు. పిళ్ళైగారు కనులుమూసుకొని యం.యన్. గారి గురించి తాను సైట్ లో చూచింది, తనకు వినిపించినదంతా చెప్పడంజరిగింది.

ఆందులొ యం.యంన్. గారిగత జన్మగురించిన విశేషాలెన్నొ ఆరిపోర్టులొ ఉన్నాయి, ఆతరువాత ఆకాగితాలను మాష్టరు గారికి అందించారు. దీనినే పిల్లరు టెస్టుఅంటారు. పిల్లర్ టెస్టు ద్వారా మాష్టరుగారు సాధకుని స్థాయి తెలుసుకుంటారు.

**36** పేజీ లో ఈధరిక్ బాడిగురించి వివరించారు, మానవశరీరాలు రక్తమాంసాలు, కండరాలతొ, నరాలతొ కూడిన ఎముకలగూడు. ఆహారాదులవలన వృద్ది, క్షయం కలిగి మాములుకళ్ళకు కనిపించే ఈశరీరాన్ని, నియంత్రించి నడిపించు మరొశరీరం ఒకటి ఉంది. దానినే ప్రాణమయశరీరం అంటాము. అదే ఈధరిక్బాడి. శక్తినిప్రవసరింవజేయునాడిమండలాలు, చక్రములు, మొదలగు సూక్తశక్తికేంద్రాలన్ని ఈ ఈధరిక్ బాడీలో ఉన్నాయి. దీనినే ప్రాణమయశరీరం అనికూడ అంటారు, మన యోగంలో ఈ ఈధరిక్ బాడిని ఘనీభవింపజేసి ఒక ఆకారానికి మార్చ వలసి యున్నది.

భృక్త రహిత తారకరాజయోగం మాష్టరు గారి వివరణ:



మన యోగంపేరు భృక్తరహిత రాజయోగం,భృక్త అంటే మాయావరణం-ఈ మాయవరణం అనేది మనలోని కుండలిని చుట్టూర మూడుపొరలుగా అలుముకొన్న వలయాలు. వీటిలోపల సృష్టి రహస్యాలు ఉంచబడి యున్నాయి. ఈ రహస్యాలు పరబ్రహ్మస్వరూపులైన మాష్టరు సి.వి.వి గారిద్వారా మాత్రమే బహిర్గతంకాగలవు. అటుకుండలిని రహస్యం బహిర్గతమైనప్పుడు అనగా భృక్తము రహితము అయినప్పుడు సాధకునికి లభించునది తారకము. అంటే ఆనందము బ్రహ్మానందము. అలాంటి బ్రహ్మానందానుభూతిని తెలియజేయునది మనయోగము. రాజయోగం అంటే సాధకుడు తనమనః ప్రాణాదులను మాష్టరుగారికిసమర్పణ చేసిమాస్టరుగారి సూచనలు హెచ్చరికలు పాటిస్తు,నియమబద్దంగా త్వరితగతిన గమ్యంచేరుటకు చేయు అభ్యాసమే నూతన రాజయోగము. మరణానంతరము బ్రహ్మములో కలియుట అనునది సరియైనది కాదు. జీవుడు తన వ్యక్తిత్వమును నిలుపుకొనుచు తనప్రస్తుతరూపము నందే దివ్యత్వమును నిలుపుకొని సర్వ వ్యాపకతను సాధించాలి. ముక్తిఅంటే దేహము రహితమైన పిదప అని అర్దముకాదు. యోగాభ్యాసమునకు శరీరం అవసరము. ఈశరీరం శాశ్వతంగా నిలబడాలి.ఎటువంటి బాధలకు లోను కాకుండా సర్వస్వతంత్రుడుగా సదా ఆనందముగా స్థిరముగా ఉండాలి. లేమి అనునది ఎందునుఉండరాదు. సదాపూర్ణుడుగా ఉండాలి. ఇదే బ్రహ్మానంద స్థితి. ఇదే మన యోగ గమ్యము.ఈ గమ్యమును జీవరాసులన్నీ చేరుటయేయోగ గమ్యము. మాష్టరు గారు తన సంకల్పముతోవారి దివ్యశక్తిని మనకుండలిలో ప్రవేశపెట్టడమే ఇనీసియేషన్.

ప్రాక్టిసు గురించిమాష్టరుగారు ఏ సంకల్పానికి ప్రాణమై యున్నారో ఆప్రాణశక్తిలోని అతి సూక్ష్మాతిసూక్ష్మ మొత్తాన్ని మన

కుండలినిలొ ప్రవేశ పెట్టిన తరువాత కొన్నిప్రకంపనల ద్వారా కుండలిని తనలోనిపూర్వపుశక్తిని బయటకు పంపుతుంది. వెనుకటి సృష్టివిధానంలోని విషయాన్ని ప్రకంపనల ద్వారా బయటకు పంపుతున్నపుడు కుండలినిలోని మాష్టర్స్ ఫ్యూ ట్రూత్ సెంటరై క్రమంగా కుండలిని ఆక్రమించుకుంటుంది. మునుపటి సృష్టి విధానంలోని విషయాలను బయటకు నెడుతుంది. మరియొక వైపు సత్య పదార్ధము ఆస్థలాన్ని ఆక్రమించు కొనుట మనలొ జరుగుతుంది. దీనినే ప్రాక్టీసుఅంటారు

1919 లో జనరల్ కాల్ పూర్తి అయిన తరువాత ఆసాయంత్రం మాష్టరుగారు నరసింహానికి ప్రయరుకార్డు ఇచ్చి మాష్టరుగారి పేరును కొన్నాళ్ళు ప్రాక్టీసుచేయమన్నారు. మొదటి సారి మాష్టరుగారిచ్చిన ప్రెయరు ఫారం మాష్టరు సి.వి.వి నమస్కారం. నాశరీర ప్రకృతిని స్వస్థతచేసి ఉద్ధరింపవేడుచున్నాను. "ప్లీజ్ రెక్టిఫయ్ అండ్ డెవలప్ మై సిష్టమ్''.

రాశీచక్రంలోని మొత్తం 360 డగ్రీలలో 30 డిగ్రీలను ఒకరాశిగా విభజించగా ఏర్పడిన 12 రాశులలోని జన్మ రాశికి ఎదు రు గా నున్న ఇంటిని క్విల్ హౌస్ అంటారు. సంవత్సరంలోని 12 నెలలొ ప్రతి నెలలో గ్రహాదిపత్యం మారు తుంటుంది. అందు వలన 60 సంవత్సరాలు 60 బ్రీతింగ్స్ పై ఆధారపడి పని చేస్తునాయి. బ్రీతింగ్ ప్రిన్సిపుల్స్ 100వ పనిచేయదు.

చంద్రగ్రహణం:

చంద్రగ్రహణ సమయంలో ఎక్లిప్స్ కోర్సు లోని 1000 నామాల ప్రాక్టీసు యోగాస్కూలులో చేయించారు. ఉండేవారు ఉండి మిగిలినవారు వారిఇండ్లకు వెళ్ళవచ్చన్నారు. వారువెరిడియన్ సమయంలో మాత్రం మెరిడియన్ రెగ్యులెషన్ యొక్కవర్కింగు బెనిఫిట్ అందరికి అందాలని సంకల్పం చేసుకోవాలన్నారు. ఎక్లిప్స్1000



నామాలు చంద్రగ్రహణ సమయంలో ప్రాక్టీసుచేయడంవలన గ్రహమండలాలనుండి ఆర్బిట్ షోకన్చేయడం జరుగుతుంది. అందువలన ఈధరిక్లెవల్కు ఆర్బిట్ దిగివస్తుందని ఎక్లిప్కోర్స్ గురించి మాష్టరు సి.వి.వి గారు వివరించారు.

53పేజి లో

యం.యన్ గారు జనరల్ కాల్1920 కు కుంభకోణంవెళ్ళాలనుకొని అది వాయిదా పడటంతో నిరుత్సాహపడుతుండగా సాయంత్ర ప్రార్ధనలో మాష్టరుగారునవ్వుతూ దర్శనమిచ్చి ఇలాఅన్నారు మిష్టర్ యం.యన్ నేను నీలోనే ఉన్నానునీవు ఎప్పుడు పిలిస్తే అప్పుడు పలుకుతాను. ఒక్కసారినన్ను తలిస్తే చాలు నీఎదుట నిలుస్తాను. నీవు అడిగితే సమాధాన మిస్తాను ఫోన్లొ మాట్లాడినట్లుమాట్లాడుతాను. కుంభకోణంలో జరిగే ప్రతికోర్సు ఫలితం నీకు అందుతుంది. అభివృద్ధి ఉంటుంది. అన్న గురుదేవుల మాటలు యం.యన్ గారికి, ఎంతొ ఆనందం కలిగించాయి. అక్కడ కుంభకోణంలొ సి.వి.వి గారు మెమరి అండ్ మెమరాండం గురించి ఇస్తున్న వివరణ ఇక్కడ ఒంగోలులో ఉన్న యం.యన్ గారికి వినిపిస్తుండేది.

టీకోర్సు వివరణ:

ఈకోర్సు మానవుని ఉనికిని తెలిపే కోర్సు. అనగా మానవ రూపాన్ని ఉత్పత్తిచేసే కుండలిని చరిత్ర తెలియచెప్పే ప్రణాళిక. ఈకోర్సు లోని82 నామాలు మనవెన్నెముకలోని ఖూనలకు జరుగవలసిన నవరణలను తెలుపుతాయి. ఈకోర్సు ప్రాక్టీసుచేస్తున్నప్పుడు సాధకుడిని పూర్తి జాగ్రతావస్థ స్థితియందుంచి దివ్యశక్తులను అతని దేహంలో ప్రవేశపెట్టి అనేకక్రొత్తకేంద్రాలను ఏర్పాటు చేసినూతన దేహనిర్మాణానికి మార్గంచూపే దివ్యప్రణాళిక. అనలైన కుండలిని హితు కేంద్రం వద్దఉన్నది. ఈ కేంద్రంలో

మానవులలో 40 వ సంవత్సరపు వయస్సులో ఆజ్ఞ చక్రానికి కొద్దిగ క్రింద లేదా విశుద్ధచక్రానికి పైభాగాన ఏర్పడుతుంది. మాష్టరు యోగా సాధకులలో ఇన్సియేషన్ తరువాత ఏర్పడే ప్రముఖ సెంటరుఇదే.

## ఒలిడియర్ రెగ్యులేషన్ గురించి:

తెలుగులో: బండ్లబోల్తాకొట్టడం,అగ్నిప్రవమాదాలు, యుద్ధభయాలు, వాటిగురించి హెచ్చరించారు. రీచింగ్ డే ఆలస్యంగురించి వివరించారు. అది ఎప్పుడు వస్తుందో ప్రస్తుత స్థితిలో ఏమి చెప్పలేము అన్నారు. ఒలిడియర్ రెగ్యులేషన్ ప్రాక్టిసు వలన సాధకునికి శారిరకంగా అతి వేడి, అలనట కలుగవచ్చును. కంగారుపడవలసిన పనిలేదు. శ్రద్ధతో కూల్డెన్ మొదలైనవి చేయండి. 13 సార్లు కూల్డెన్ ప్రయరు ఉచ్చరించి ఒక నిమిషము విశ్రాంతి తీసుకొని పరిశీలన చేయండి అంతాసర్దుకుంటుందని ఉద్బోదించారు

మిగతా .... మారాబోవు సంచికలో

అక్కిరాజు అచ్యుత రామశర్మ
గ్రంధపరిచయ కర్త



## ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు. సూర్యోదయం సమయములో ఉన్న తిధిని ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశులకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| మొదటి పౌర్ణమి అమావాస్య కోర్సులు | చైత్రం | శ్రావణం | మార్గశిరం |
| రెండవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | వైశాఖం | భాద్రపదం | పుష్యం |
| మూడవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | జ్యేష్టం | ఆశ్వయుజం | మాఘం |
| నాల్గవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | ఆషాఢం | కార్తీకం | ఫాల్గుణం |

04-05-2015 సోమవారం పౌర్ణమి - 2వ-ఫుల్ మూన్ కోర్స్
12-05-2015 మంగళవారం ధనిష్ఠ నక్షత్రం
18-05-2015 సోమవారం అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్
02-06-2015 మంగళవారం పౌర్ణమి - 3వ-ఫుల్ మూన్ కోర్స్
08-06-2015 సోమవారం ధనిష్ఠ నక్షత్రం
15-06-2015 సోమవారం అరుంధతి రెగ్యులేషన్స్
16-06-2015 మంగళవారం అమావాస్య - 3వ-న్యూ మూన్ కోర్స్
02-07-2015 బుధవారం పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్
05-07-2015 ఆదివారం ధనిష్ఠ నక్షత్రం
12-07-2015 ఆదివారం అరుంధతి రెగ్యులేషన్స్
16-07-2015 గురువారం అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్
31-07-2015 శుక్రవారం పౌర్ణమి - 1వ-ఫుల్ మూన్ కోర్స్